# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రాంలో
అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని
నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.
అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.
సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 గురువారం12 సెప్టెంబర్ 2024

Digital Edition


## యూట్యూబ్ లను చూస్తే వెన్నులో వణుకు



ప్రజా గొంతుక డెస్క్

కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు నిప్పులు చెరిగారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపిస్తున్న యూట్యూబ్లను చూస్తే రేవంత్ రెడ్డికి వెన్నులో వణుకు పుడుతోందని హరీశ్ రావు పేర్కొన్నారు.కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైమాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు నిప్పులు చెరిగారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపిస్తున్న యూట్యూబ్లను చూస్తే రేవంత్ రెడ్డికి వెన్నులో వణుకు పుడుతోందని హరీశ్ రావు పేర్కొన్నారు. నర్సాపూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో హరీశ్రావు మీడియాతో మాట్లాడారు.


## రూ.కోటివిరాళం అందచేసినపవన్



ప్రజా గొంతుక డెస్క్

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భేటీ. అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.కోటి విరాళం చెక్ ను రేవంత్ కు అందజేశారు పవన్.

## కేంద్ర హోంమంత్రి అమిత్ షాకునివేదిక



ప్రజా గొంతుక డెస్క్

ఏపీ, తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ భారీ వర్షాలు, వరదల కారణంగా అనేక ప్రాంతాలు నీటమునిగి తీవ్ర నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. కేంద్రమంత్రి శివరాజ్సింగ్ చౌహాన్ తెలుగురాష్ట్రాల్లో పర్యటించి వరద నష్టంపై ప్రాథమిక నివేదిక రూపొందించారు. బుధవారం దిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాని కలిసి ఆ నివేదికను అందజేశారు. ఈ మేరకు శివరాజ్సింగ్ ఎక్స్లో పోస్ట్ పెట్టారు. త్వరలోనే కేంద్ర బృందాలు వరద ప్రాంతాలను పరిశీలిస్తాయని, కేంద్రం నుంచి ఆర్థిక సాయం అందుతుందని పేర్కొన్నారు.

## బాబు తప్పిదాలను డైవర్ట్ చేసేందుకే అక్రమ కేసులు

ప్రజా గొంతుక డెస్క్



ఇంత దుర్మార్గ పాలన ఏపీలో ఎన్నడూ లేదని..చంద్రబాబు సర్కార్పై వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి మండిపడ్డారు. అక్రమ కేసులో అరెస్టై గుంటూరు జైలులో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్ను వైఎస్ జగన్ పరామర్శించి ధైర్యం చెప్పారు. అన్ని విధాలా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. అక్రమ కేసులతో ఒక దళిత నేతను అరెస్ట్ చేశారనిమండిపడ్డారు."చంద్రబాబు నిర్లక్ష్యంతో విజయవాడ అతలాకుతలం అయ్యింది. బాబు తప్పిదాలను డైవర్ట్ చేసేందుకే అక్రమ కేసులు. నాలుగేళ్ల క్రితం నాటి కేసును తెరపైకి తెచ్చారు. సిట్టింగ్ సీఎంను టీడీపీ నేత దారుణంగా దూషించాడు. సీఎంగా నన్ను దూషించినా బాబులా కక్ష సాధింపునకు దిగలేదు. 41 ఏ కింద నోటీసులు ఇచ్చి కోర్టులో ప్రవేశపెట్టాం" అని వైఎస్ జగన్ గుర్తు చేశారు.చంద్రబాబు తప్పుడు పలుకుతున్నావ్ సాంప్రదాయానికి నాంది"నాడు జరిగిన ఘటనలో నందిగం సురేష్ ఉన్నాడా?. సీసీ ఫుటేజ్లో ఎక్కడైనా నందిగం సురేష్ కనబడ్డాడా?. చంద్రబాబు తప్పుడు సాంప్రదాయానికి నాంది పలుకుతున్నావ్. మీ ప్రభుత్వం ఎల్లకాలం ఉండదు. ఇదే తప్పుడు సాంప్రదాయం ఒక సునామీ అవుతుంది. మీ నాయకులకు ఇదే గతి పడుతుంది.. ఇదే జైల్లో ఉంటారు. రెడ్బుక్ పెట్టుకోవడం ఏదో ఘనకార్యం కాదు. పాలన గాలికొదిలేసి రెడబ్బుక్పైనే బాబు దృష్టి పెట్టాడు. ప్రజా సమస్యలపై దృష్టి లేదు." అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు.సూపర్ సిక్స్ హామీలు.. ఇప్పుడు మోసమని తేలాయి. రాష్ట్రంలో పాలన ఉందా?. సచివాలయ వ్యవస్థను నీర్వీర్యం చేశారు. ఇంటింటికి సేవలను నిలిపేశారు. ఈ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి సాయం లేదు. అమ్మఒడి పథకాన్ని గాలికొదిలేశారు. బడుల్లో తిండి తినలేక విద్యార్థులు ధర్నాలు చేస్తున్నారు. ఆసుపత్రుల్లో మందులు, నర్సుల కొరత ఉంది. మెడికల్ కాలేజీలను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రజలకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి" అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

## సెప్టెంబర్ 17పై తెలంగాణ ప్రభుత్వం కీలకనిర్ణయం

ప్రజా గొంతుక డెస్క్

సెప్టెంబర్ 17పై తెలంగాణ ప్రభుత్వం కీలకనిర్ణయం తీసుకుంది. రోజున తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది.సెప్టెంబర్ 17రోజున తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో జాతీయ జెండాను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని పేర్కొంది. జిల్లాల్లో జెండా ఆవిష్కరణ చేసే ప్రజాప్రతినిధుల పేర్లను ప్రభుత్వం ఖరారు చేసింది.



## పెద్ద మనసు చాటుకున్న తెలంగాణ పోలీసులు ..

### తెలంగాణ పోలీస్ అకాడమీ లో క్రీడా భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్

ప్రజా గొంతుక డెస్క్



పోలీసు ఉద్యోగుల పట్ల తమ ప్రేమను చాటుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు పోలీస్ ఉద్యోగ సంఘాల నేతలు. ఈ సందర్భంగా వరద బాధితులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి పోలీసు 11,06,83,571 రూపాయలను పోలీసు అధికారుల సంఘం తరపున, డీజీపీ జితేంద్ర ఆధ్వర్యంలో చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు. ధన్యవాదాలు తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు పెద్ద మనసుతో ముందుకు వచ్చిన పోలీసులను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో ప్రజలు కకావికలం అయ్యారు. వరదల ధాటికి పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి. వేల మంది నిరాశ్రయులయ్యారు.సర్వం కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు పలువురు సినీ, రాజకీయ, ఇతర ప్రముఖులు ముందుకు వచ్చారు. వరద బాధితుల కోసం భారీగా విరాళాలు ప్రకటించారు. ఈ క్రమంలోనే వరద బాధితుల కష్టాలను చూసి చలించిపోయిన తెలంగాణ పోలీసులు సైతం అంటూ ముందుకు వచ్చారు. తమ ఒక్క రోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించి మరోసారి పెద్ద మనసు చాటుకున్నారు.తెలంగాణ పోలీస్ అకాడమీలో నూతనంగా నిర్మించిన క్రీడా భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన కొంత సేపు పోలీస్ ఉన్నతాధికారులతో షటిల్ ఆడారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, పోలీస్ యంత్రంగానికి కావాలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.. ఈ క్రీడా ప్రాంగణంలో షటిల్, టిటి, తో జిమ్ కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ



కార్యక్రమంలో డిజిపి జీతేందర్ తో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..సైనిక్ స్కూళ్ల తరహాలో పోలీసు ఉద్యోగుల పిల్లలకు ప్రత్యేక స్కూళ్ళు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి తెలంగాణ పోలీస్ అధికారుల సంఘం ధన్యవాదాలు తెలిపింది. ప్రతి విషయంలో ప్రత్యేక తరహా పాలన చూపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన ఎస్ఐ పాసింగ్ అవుట్ పరేడ్లో ఈ ప్రకటన చేశారు. యాభై ఎకరాల స్థలంలో హైదరాబాద్, వరంగల్లో అత్యంత ఆధునికంగా స్కూళ్ళను నిర్మిస్తామని ప్రకటించారు. అందులో హోం గార్డునుండి డీజీపీ స్థాయి వరకు తమ పిల్లలను చదివించుకోవచ్చున్నవారు.

## గణేశుని నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న నల్లగొండ జిల్లా

# ఎమ్మెల్సీయం సి కోటిరెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి//హాలియా//షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా:



నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా పట్టణం. మూడో వార్డు నందుగణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగాసీకే యూత్ ఆహ్వాన మేరకు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన. మాజీ అబ్కాబ్ చైర్మెన్ యడవల్లి విజయేందర్ రెడ్డితోకలిసి గణపతిని దర్శించుకున్న.నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డిగణేష్ నవరాత్రి ఉత్సవాలలో సీకే యూత్ గణేష్ మండపం వద్ద గణేశు ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణేష్ ని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఎమ్మెల్సీ,పెద్దలు విజయేందర్ రెడ్డి ఈరోజు అన్నదానం ప్రదానం చేసిన నామని ఆనంద్ గార్ల దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు.గణేష్ మండపం విచ్చేసిన ఎమ్మెల్సీని మరియు పెద్దలు విజయేందర్ రెడ్డిను యూత్ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.తదనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో.మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్,మూడవ వార్డ్ కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్,పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు వద్దే సతీష్ రెడ్డి,మాజీ యం.పి.టి.సి గద్దం రమణయ్య,ప్రముఖ వేత్త నామని సుధాకర్,సీకే యూత్ అధ్యక్షులు బండి రమేష్,మరియు వార్డు సభ్యులు,సీకే యూత్ సభ్యులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచినీటి కి ఇబ్బంది రాకుండా పైప్ లైన్ సరి చేయించిన

మున్సిపల్ చైర్ పర్సన్ : యడవెల్లి అనుపమ- నరేందర్ రెడ్డి.
(ప్రజా గొంతుక న్యూస్ )



నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి// షేక్ షాకీర్బీబీ హాలియా నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట గ్రామం లో 1,2 వ వార్డులో ఉన్నటువంటి వాటర్ సమస్యను పంపు ఆపరేటర్ గత కొద్ది రోజులుగా పరిశీలిస్తూ పైప్లైన్ అక్కడక్కడ పగలడం వల్ల వాటర్ ట్యాంక్ లోకి పోవడం లేదు అని చైర్మన్ దృష్టికి తీసుకువస్తే తక్షణమే జెసిబి మరియు పైపులు ఇప్పియడం జరిగింది. అలాగే వార్డు ప్రజలకు వాటర్ సమస్య ఉండకుండా చూసుకోవాలని పంపు ఆపరేటర్ కు తెలియజేసి జరిగే పనిని హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ సలహాదారులు యడవెల్లి నరేందర్ రెడ్డి పర్యవేక్షించారు.

# బొల్లారం మున్సిపల్ పోచమ్మబస్తి 19వ వార్డ్ నాలుగున్నర ఏళ్ళు గడుస్తున్న పూర్తికాని పనులు

పోచమ్మబస్తీ కాంగ్రెస్ నాయకులు ఎండీ ఇమ్రాన్ నవీన్ రెడ్డి మున్సిపల్ అధికారుల మీద ఫైర్
ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 11



రోడ్లు ఇలా ప్రయాణం ఎలా గుంతలమయంగా రహదారులు నత్తనడకన మిషన్ భగీరథ పనులు ఇబ్బంది ఎదుర్కొంటున్న ప్రజలు పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు బొల్లారం మున్సిపల్ ప్రతి ఏటా కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది ప్రతి ఏటా ఆదాయం అభివృద్ధికి ఖర్చు చేస్తున్నామని లెక్కలు చెబుతున్నారనే తప్ప చేపట్టిన అభివృద్ధి మాత్రం సూన్యం. ఏళ్ల కాలం నుంచి రోడ్లు గుంతలమయంగా ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు దీంతో పోచమ్మ బస్తి ప్రజలు ఎంతో ఇబ్బంది ఎదుర్కొంటున్నారు తక్షణమే మరి వాటి మీద చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఎండీ ఇమ్రాన్,నవీన్ రెడ్డి బస్తి వాసులు మహిళలు ఉన్నారు

# దల్లి రమాదేవి ని అభినందించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు గ్రహీత శ్రీమతి దల్లి రమాదేవి ని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అభినందించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎండి నవాబ్, ఉప్పాడ ప్రసాద్ రెడ్డి, యడమటికంటి రోషి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్థివదేహానికి నివాళులు అర్పించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్, కట్టెబోయిన అనిల్ కుమార్

(ప్రజా గొంతుక న్యూస్)నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి//షేక్ షాకీర్





నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం పోతునూరు గ్రామానికి చెందిన విద్యార్థి దశ నుండే ఉద్యమ స్ఫూర్తి ని కొనసాగిస్తూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి కృషి చేసిన బిసి సంక్షేమ సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు మరణించినారు. అట్టి విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్ళి పార్థివాదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ఈ కార్యక్రమంలో వారివెంట ఇసురాజు సైదులు యాదవ్, మేకల నాగయ్య యాదవ్, సైదులు గౌడ్, మన్నెం కోటి బిసి సంఘం నాయకులు, గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు

# అడవులను రక్షించాల్సిన బాధ్యత అందరి పైన ఉంది.పొదెం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలో అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం పిలుపు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మానవాళి మనుగడకు ప్రాణవాయువు అందిస్తూ, సకల జనుల హితం కోరుతున్న అడవులను రక్షించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సభ బుధవారం హైదరాబాదులోని నెహ్రూ జూలాజికల్ పార్కులో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అడవిని కాపాడుతూ చక్కని విధులు నిర్వహిస్తున్న అటవీ ఉద్యోగుల సేవలను గుర్తు చేశారు. అమరులైన అటవీ ఉద్యోగులకు నివాళులర్పించారు. అడవిని మనం కాపాడితే, అవి మనకు రక్షణ ఇస్తాయని, భావితరాలకు అండగా నిలుస్తాయని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకంపై ప్రధాన దృష్టి సారించి, నర్సరీల పెంపకం చేపడుతోందని తెలిపారు. వన్యప్రాణులను కూడా రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కల పెంపకం వాటి ప్రయోజనాలు గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.డోబ్రీయల్ పీసీసిఎఫ్,డాక్టర్ మేరు.పీసీసీఎఫ్ విజిలన్స్,డాక్టర్.సువర్ణ పీసీసీఎఫ్ అడ్మిన్,డాక్టర్.ప్రియాంక వర్గీస్ సి సి ఎఫ్, డాక్టర్.రామలింగం సి సి ఎఫ్ ప్రొడక్షన్, ఎస్ జె.ఆశ సి సి ఎఫ్, %వా%.రాంబాబు డీ సి ఎఫ్,మెండెం జయరాజు,రౌతు నరసింహారావు తదితర రిటైర్డ్ అటువై శాఖ ముఖ్య అధికారులు, ప్రస్తుత అధికారులు,అమరవీరుల కుటుంబ సభ్యులు.తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం మరియు చాణక్య ఎక్స్- ఫౌండేషన్ ఆధ్వర్యంలో సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణ ప్రభుత్వం మరియు చాణక్య ఎక్స్- ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ ఆగ్రో ఎక్సపో తెలంగాణ -2024 ప్రిమెమర్.3 రోజుల సదస్సు కోసం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి సదస్సు నిర్వహించటకు అనుమతి కోరెను. దీని యొక్క ముఖ్య ఉద్దేశం రైతుల వ్యవసాయంలో తమ పంటను ఆధునిక పద్ధతులతో నైపుణ్యతతో విదేశాలకు ఉత్పత్తి చేయడం ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం.రైతులకు వ్యవసాయంలో వివిధ నైపుణ్యాలను నేర్పించి కొత్త ఒరవడిని సృష్టించి వ్యవసాయ ఉత్పత్తులలో ఎగుమతిలో దేశంలో మొదటి రాష్ట్రం గా చేయడమే లక్ష్యం.ఈ వేదికను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఇవ్వడం జరిగింది ఇందులో ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు గండ్ర సత్యనారాయణ చాణిక్య ఎక్స్ ఫౌండేషన్ చైర్మన్ వర ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు రుగ్వేద్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# నిలకడగా గోదారి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి మరోసారి ఉగ్రరూపం దాల్చుతోంది.నెమ్మదిగా నీటిమట్టం పెరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం 6 గంటలకు నదిలో నీటిమట్టం 50.5 అడుగుల వద్ద ప్రవహిస్తున్నట్లు సమాచారం. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో పాటు దిగువ ప్రాంతంలో ఉన్న శబరినది పోటెత్తడంతో భద్రాచలం వద్ద నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది. 48 అడుగులు దాడిన తరువాత అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక కూడా జారీ చేశారు.గత రెండు రోజుల నుంచి వేగంగా పెరుగుతున్న గోదావరి నీటిమట్టం బుధవారం ఉదయం 5 గంటలకు 50.5 అడుగుల వద్దకు చేరి నిలకడగా ప్రవహిస్తోంది. నీటిమట్టం 53 అడుగులు దాటితే మూడో ప్రమాద హెచ్చరిక జారీచేయనున్నట్లు అధికారులు తెలిపారు. గోదావరి నీటిమట్టం పెరగడంతో స్నాన ఘట్టాల ప్రాంతం వద్ద వరద ఉధృతి పెరిగింది.రాముల వారి గుడి కళ్యాణ కట్ట వద్దకు వరద నీరు చేరడంతో భక్తులను నది వద్దకి అనుమతించడం లేదు.

# భక్తులు లేక వెలవెలబోతున్న భద్రాచలం రామాలయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం రామాలయం గత కొద్ది రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలు పడటంతో భద్రాచలం రామాలయానికి భక్తుల తాకిడి తగ్గింది .భద్రాచలం రామాలయంలో భక్తులు లేక ప్రధాన కూడలులు ఎప్పుడూ భక్తులతో రద్దీగా ఉండే స్వామి వారి మాడవీధులు వెలవెలబోతున్నాయి.ప్రత్యేక దర్శనం ఉచిత దర్శనం మరియు క్యూలైన్లలో భక్తులు లేక రామాలయం అంత నిర్మానుషంగా మారింది. రామాలయం నిర్మానుషంగా మారడానికి కారణం గత కొద్ది రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలు ప్రధాన కారణమని చెప్పవచ్చు.

## ఖైరతబాధ్ గణనాథుడిని దర్శించుకున్న శ్రీనివాస బుక్ స్టాల్ యజమానిపాంపాటి శ్రీనివాస రావు

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి //షేక్ షాకిర్ హాలియా



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ మిర్యాలగూడ రోడ్డులో గల శ్రీనివాస బుక్ స్టాల్ యజమాని,పాంపాటి శ్రీనివాస రావు,హైదరాబాద్ లోని ఖైరతబాద్ గణనాథుడిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# నిరుపేదలకు అండగా సినీ నటుడు ఆదిత్య ఓం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు, నిరుపేదలకు సినీ హీరో( బిగ్ బాస్ 8 ఫేమ్) ఆదిత్య ఓం అండగా నిలిచారు. మంగళవారం దుమ్ముగూడెం గ్రామంలో సినీ హీరో ఆదిత్య ఓం బృందం పర్యటించి మండల పరిధిలోని చెరుపల్లి గ్రామ వాస్తవ్యుడు పాకాల పాటి విజయ్ వర్మ ఆధ్వర్యంలో నిరుపేదలైన 60 కుటుంబాలకు నిత్యవసర సరుకులు, బియ్యంతో పాటుగా దుప్పట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా దుమ్ముగూడెం గ్రామంలో జాలారి వీధిలోని వికలాంగురాలైన మొసలి కరుణ కు ఉచితంగా వీల్ చైర్ అందజేస్తామని విజయ్ వర్మ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకన్న రాజు, పిలక వెంకటరమణారెడ్డి, గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్, మొసలి రాంబాబు, లంక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ అమరుల త్యాగం వృధా కాదు






**ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**
**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

ఈ ప్రకృతిని కాపాడే క్రమంలో అటవీశాఖ సిబ్బంది ప్రాణాలు కూలిపోయారని వారి త్యాగం వృధా కాదు వారి త్యాగాలను స్మరించుకుంటూ అడవులను వన్యప్రాణులను ప్రకృతిని కాపాడేందుకు మరింత కంకణబద్ధులై అటవీ శాఖ పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు.బుధవారం జాతీయ అటవీశాఖ అమరవీరుల దినోత్సవం సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలో అమరులను తలుచుకుంటూ అటవీ శాఖ అధికారులు సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రాణాలైనా అర్పిద్దాం అడవులను కాపాడుదాం, జోహార్ అటవీశాఖ అమర వీరులారా అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ అమరవీరుల స్థూపం వద్ద అటవీశాఖ అధికారులు సిబ్బంది వాళ్లు అర్పించారు. చెట్టును కాపాడితే భూలోకాన్ని కాపాడినట్టేనా..ప్రపంచం వ్యాప్తంగా 33 శాతం అడవులు ఉండాలని, గతంతో పోల్చుకుంటే నల్లమల అడవులు మరింత అభివృద్ధి చెందాయని, అందుకు అధికారులు సిబ్బంది కృతనిచ్చేంతో పనిచేస్తున్నందుకే కుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ ఉన్నదని గా పులుల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని, చెట్టును కాపాడితే భూలోకాన్ని కాపాడినట్లే దీనిని అర్థం చేసుకొని అటవీ శాఖ అధికారులు మరింత సమన్వయంతో తమ విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరలో నల్లమల లో మంత్రి కొండా సురేఖ పర్యటన..నల్లమల అడవులు గుర్తుండి పోయేలా పెద్దపురుల సంఖ్య పెంచేలా అందరి కృషి అవసరమని, టైగర్ కు అత్యధిక ప్రాధాన్యత ఎక్కడ ఉన్నదంటే దేశంలోనే అమ్రాబాద్ గుర్తుండాలని, ఇక్కడి ప్రకృతి అందాలు ప్రపంచానికి చూపే విధంగా టూరిజం అభివృద్ధి చెందాలని, తెలంగాణ రాష్ట్రానికి నల్లమల అటవీ ప్రాంతం ఊటీ లాంటిదని మిగతా ప్రాంతాలతో పోల్చుకుంటే ఒకటి రెండు డిగ్రీల ఉష్ణోగ్రత తక్కువగా ఉంటుందన్నారు. అడవుల సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక అటవీశాఖ తో రివ్యూ సమావేశం, అభివృద్ధి చర్యల కోసం త్వరలోనే రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పర్యటన నల్లములలో ఉంటుందని గుర్తు చేశారు. అత్యుత్తమ టైగర్ రిజర్వ్ ప్రాంతంగా కావాలి...నల్లమల అటవీ ప్రాంతం అమ్రాబాద్ రిజర్వ్ టైగర్ ఏర్పాటు అనంతరం గత కొద్ది సంవత్సరాలుగా పెద్దపురుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి అన్నారు. అమరుల ప్రాణ త్యాగాలు వృధా కావద్దని, ప్రస్తుతం ఈ అడవుల్లో 34 అది గత రెండు రోజుల క్రితం ఎన్ టి సి ఏ వారు నివేదిక వెల్లడించారని గుర్తు చేశారు. ఉన్న సిబ్బంది చాలా నిబద్ధతతో పని చేస్తున్నారని, అడవులు వన్యప్రాణుల సంరక్షణ పెరిగిందని, సమీప గ్రామాల ప్రజలను అడవులను రక్షించే విషయంలో మరింత చైతన్యం పరిచి పర్యావరణ అభివృద్ధికి పాటుపడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, అచ్చంపేట అమ్రాబాద్ డివిజన్ అధికారులు, సెక్షన్, బీట్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట సర్వ హక్కులు "సిపిఐ కే"



రైతాంగ సాయుధ పోరాట యోధుల్ని మరిచి హిందు ముస్లింల పేరుతో బిజెపి రాద్ధాంతం
తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో తక్కళ్లపల్లి
వరంగల్, సెప్టెంబర్ 11 (ప్రజా గొంతుక):

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సర్వ హక్కులు సిపిఐ పార్టీకే దక్కుతాయని, దానికి పేటెంట్ తామేనని, ఎర్రజెండా నీడలోనే సాయుధ పోరాటం జరిగిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76 వ వారోత్సవాలు బుధవారం వరంగల్ సమీపంలోని బొల్లికుంట సీపీఐ కాలనీ అంబేద్కర్ నగర్ లో ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సిపిఐ ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేదని, నైజాం మూకలు చెలరేగి ప్రజల్ని చిత్రహింసలకు గురి చేసేవారన్నారు. ఈ క్రమంలోనే ఆంధ్ర మహాసభ ఏర్పడి విరోచిత పోరాటాలు చేస్తూ.. 10లక్షల ఎకరాల భూముల్ని ప్రజలకు పంచడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఇంతటి ఘన పోరాటం జరగలేదని, ఇంత పెద్ద మొత్తంలో భూముల పంపిణీ జరగలేదన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని, తెలంగాణతో పాటు కర్ణాటకలోని మూడు, మహారాష్ట్రలోని ఐదు జిల్లాలతో కలిసి తెలంగాణ హైదరాబాద్ సంస్థానం ఉండేదన్నారు. నాడు నైజాం నవాబు చేతిలో ఉండగా ప్రత్యేక దేశంగా ప్రకటించుకునే ప్రయత్నం జరిగిందన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, సోయాబుల్లాఖాన్ వంటి అనేక మంది పోరాటం ఫలితంగా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందువులుకు వ్యతిరేకంగా జరిగిందని బిజెపి దొంగ మాటలు మాట్లాడుతుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న బందగీ, సోయాబుల్లాగాన్ లాంటి వారు ముస్లింలే కదా అని అన్నారు. అసలు బిజెపి ఆనవాళ్లు అప్పుడేమైనా ఉన్నాయా అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని పోరాట యోధుల విగ్రహాలు ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర లిఖించాలని డిమాండ్ చేశారు. పాలకుల తీరు మారనందున సామాజిక, ప్రజా తెలంగాణ కోసం మరో పోరాటానికి యువత సిద్ధంగా ఉండాలని, హిందు, ముస్లింతగాదాలు పెట్టే వికృత ఆగడాలను ఎదిరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కె బాష్ మియా, జిల్లా నాయకులు గన్నారపు రమేష్, బుస్సా రవీందర్, దామెర విజయ్ కుమార్ అలియాస్ కృష్ణ, ఓర్సు రాజు, ఎండి అక్బర్ పాషా, ల్యాదళ్ల శరత్, సుంకరి భవాని, చిట్యాల సువర్ణ, చిరంజీవి, జన్ను రాజు, శంషుద్దీన్, వనం సౌందర్య, ప్రభాకర్, రమేష్, ఎడ్ల రాజు, శ్రీను, కిరణ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు అమలు చేయాలి





బీసీ సంక్షేమ సంఘం జిల్లా : జిల్లా కార్యదర్శి- బంటు కవిత
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// మిర్యాలగూడ //నల్లగొండ జిల్లా

బీసీ కుల గణన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని కోర్టు తీర్పు ఇచ్చింది నేపథ్యంలో బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు బీసీ నాయకులు అందరికీ ధన్యవాదములు తెలుపుతూ మిర్యాలగూడ పట్టణంలో కాలేజీ విద్యార్థులతో జ్యోతి భా ఉన్న పూలే విగ్రహం వరకు ర్యాలీ చేయడం జరిగింది,, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత మాట్లాడుతూ బీసీలందరూ కూడా ఐక్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలని కోరారు, సీఎం రేవంత్ రెడ్డి తప్పకుండా 42 శాతం రిజర్వేషన్ లు బీసీలకు కేటాయించాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో,బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కే సురేష్ యాదవ్,బీసీ జేఏసీ కో కన్వీనర్ దాశరాజు జయరాజు,బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్,బీసీ సంగం రాష్ట్ర నాయకులు కోల సైదులు, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు సిరిసినగండ్ల ఈశ్వర చారి,బీసీ సంఘం నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు యాదవ్, , బీరప్ప,కుమార్ తదితరులు పాల్గొన్నారు

# టాస్క్ ఫోర్స్ మరియు వర్ధన్నపేట పోలీసుల దాడులు

బారీగా 12 లక్షల 48 వేల విలువ గల 480 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత
స్వాధీనపర్చుకున్న సొత్తు వివరాలు
1. సుమారు 12,48,000/- రూపాయల విలువ గల 480 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం
2. పి.డి.ఎస్ బియ్యంతో ఉన్న %ూా 30ూా%1851 మహీంద్రా మినీ వాహనం.



వరంగల్. సెప్టెంబర్ 11 (ప్రజా గొంతుక):ప్రభుత్వం పేదల కొరకు ఉచితంగా పంపిణీ చేస్తున్న బియ్యంను కొందరు అక్రమార్కులు అక్రమంగా నిల్వ ఉంచి తరలిస్తున్న వాటిని అరికట్టుటకు కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ అధేశాలతో టాస్క్‌ఫోర్స్ ఎసిపి మధుసూదన్ ఆద్వర్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిఘా ఉంచి, వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మహేశ్వరి రైస్ మిల్లు-వర్ధన్నపేటలో నిల్వ ఉంచుటకు జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి తక్కువ ధరకు పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి వాహనాలలో తరలిస్తున్నారనే సమాచారంతో వర్ధన్నపేట పోలీసుల సహాయంతో, టాస్క్ ఫోర్స్ పోలీసులు రైడు చేయగా %ూా 30 ూా% 1851 మహీంద్రా మినీ వాహనంలో పిడిఎస్ బియ్యంను తీసుకురాగా వాహనంను అదుపులోకి తీసుకోగా డ్రైవరు బాలు పారిపోయాడు. మహేశ్వరి రైస్ మిల్లు ఓనర్ కొత్త రాజును అదుపులోకి తీసుకుని మిల్లును సోధా చేయగా సుమారు 12 లక్షల 48 వేల విలువ గల 480 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను వాహనాల ద్వారా దింపుకొని నిల్వ ఉంచినట్లు గుర్తించి, విచారణ నిమిత్తం నింధితుడిని స్వాధీనపర్చుకున్న సొత్తుతో వర్ధన్నపేట పోలీసులకు అప్పగించడం జరిగింది.నింధితుడి వివరాలు

1.కొత్త రాజు, తండ్రి: వెంకన్న, వయస్సు: 32 ఏళ్ల, కులం: వైశ్య, వృత్తి: రైస్ మిల్లు వ్యాపారం (మహేశ్వరి రైస్ మిల్లు-వర్ధన్నపేట) నివాసం: తిర్మలాయపల్లి, రాయపర్తి మండలము.

2.బాలు (డ్రైవరు) పరారీలో ఉన్నాడు ఇట్టి దాడులలో పాల్గొన్న టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూదన్, ఇన్స్‌స్పెక్టర్ ఎస్ రవికుమార్, ఎస్సై శరత్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది మరియు వర్ధన్నపేట పోలీస్ సిబ్బందిని కమిషనర్ ఆఫ్ పోలీసు-వరంగల్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ అభినందించారు.

# డాక్టర్ సుభాష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: మండల పరిధిలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సుభాష్ ఆధ్వర్యంలో పీహెచ్సీ పరిధిలోని నడికుడి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జ్వరంతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. అదేవిధంగా గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి, నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. దోమల వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో దోమల మందును స్ప్రేయింగ్ చేయించి గ్రామంలో దోమల నిర్మూలనకై చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోఠీ మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరు..

చేకూరి గణేష్ మాదిగు
ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకిర్// నల్లగొండ జిల్లా



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు బహుజనుల స్ఫూర్తి ప్రదాత మహిళల చైతన్యానికి ప్రతిగా నిలిచి గడీలలో గడ్డి మొలవాల ని నినాదించినటు వంటి గొప్ప నాయకురాలు చాకలి ఐలమ్మ పేరును కోఠీ మహిళా యూనివర్సిటీకి నిన్న రవీంద్రభారతిలో జరిగినటువంటి ఐలమ్మ 39 వ వర్ధంతి వేడుకలు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అదే విధంగా మహిళా కమిషన్ సభ్యురాలిగా చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేతా ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

# పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి ప్రమీల..

ప్రజా గొంతుకు న్యూస్ గుర్రంపోడు..



అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల అన్నారు మండలంలోని చేపూరు గ్రామంలో పోషక మహోత్సవం ర్యాలీ నిర్వహించారు అనంతరం గర్భిణీ స్త్రీలు బాలింతలకు పోషకాహారం పై అవగాహన కల్పించారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంగ్లా నాయక్, అంజలి ,అంగన్వాడీ టీచర్లు సుకేలా, అనిత, దేవేంద్రమ్మ ,ఉపాధ్యాయులు ఎండి గౌస్ ,మధు, ఏఎన్ఎం ఇందిరా ,ఆశాలు శ్యామల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన డా.ఎం రాజీవ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపిసిసి) అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని డా.ఎం రాజీవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్
44 వ వార్డులో సుమన్ మెడికల్ యామా ప్రభాకర్
పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్ అధ్వర్యంలో జరిగిన గణేష్ పూజా కార్యక్రమం





ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పట్టణ ప్రజలు వినాయక చవితి వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, నిమజ్జనం కార్యక్రమంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఊరేగింపులు నిర్వహించాలని సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 44 వ వార్డులో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద సుమన్ మెడికల్ యామా ప్రభాకర్, పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ పూజా కార్యక్రమంలో కక్కిరేణి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలలో స్థానిక పెద్దలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని నవరాత్రి ఉత్సవాలను కమిటీ చైర్మన్ వీరారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని "విజయవంతం చేయండి"

ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి అనురాధ, ఎం శ్రీనివాస్ వరంగల్, సెప్టెంబర్ 11 (ప్రజా గొంతుక):




రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ మరియు అసంఘటితరంగా కార్మికులు ఎదుర్కొంటున్న వివిధరకాల సమస్యలు పరిష్కరించాలని ప్రజా కార్మిక వ్యతిరేక నూతన నేర చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ.. సెప్టెంబర్ 30న చలో హైదరాబాద్ కార్యక్రమానికి భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్మిక వర్గానికి ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి అనురాధ, ఎం శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో వివిధ రూపాల్లో ప్రచార ఆందోళన కార్యక్రమం చేపడుతున్నాం సెప్టెంబర్ 13న నిజామాబాద్ 19న ఖమ్మం 20న హైదరాబాద్ ప్రాంతాల్లో ప్రాంతీయ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది. ఈ సదస్సులలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించిన... గాలి రవి కుమార్

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపోడ్ మండల కేంద్రం లో నీ ఆదర్శ పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీల ను మాజీ జడ్పీటీసీ గాలి రవి కుమార్ ప్రారంభించారు .అనంతరం మాజీ జెడ్పిటిసి రవికుమార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దృఢ సంకల్పనికి నిదర్శనం అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు, క్రీడారంగంలో కూడ రానించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలోమండల ఎంపీడీఓ శైలజ, మండల విద్యాధికారి రాములు ప్రిన్సిపాల్ అపర్ణ ,టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు కోదాటి మధుసూదన్, పి ఈ టి లు నాగేశ్వర్ రావు, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనుముల ప్రాజెక్ట్ పరిధి లో పోషణ మాసం కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకిర్// నాగార్జున సాగర్ నియోజక వర్గం// హాలియా









నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల ప్రాజెక్టు హాలియ మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ మీటింగ్ హాల్ నందు' పోషణ మాసం' ప్రోగ్రాం సందర్భంగా సిడిపిఓ ఉదయశ్రీ, అధ్యక్షతన అంగన్వాడీ టీచర్లు గర్భిణీ బాలింతల తల్లులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ అనుపమ నరేందర్ రెడ్డి, జిల్లా అధికారిని డి డబ్ల్యు ఓ సక్కుబాయి, హాజరు అయ్యారు పోషణ మాసం సందర్భంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని చెప్పడం జరిగింది గర్భిణీ తన ప్రసవ సమయం వరకు 12 నుండి 14 కేజీలు పెరగాలని గవర్నమెంట్ హాస్పిటల్ లోనే డెలివరీలు జరిగేలా ప్రోత్సహించాలని చెప్పడం జరిగింది ఒక గర్భవతి ఖచ్చితంగా నాలుగు హెల్త్ చెకప్స్ చేయించుకోవాలని ప్రతినెల గర్భిణీలు బరువులు అంగన్వాడీ సెంటర్లో చూసుకోవాలి నెలకు ఒక కేజీ నుండి రెండు కేజీల వరకు బరువు పెరగాలని రక్త పరీక్షలు కిషోర్ బాలికలకు నిర్వహించి ఐరన్ లోపం ఉన్న పిల్లలకు ఐ ఎఫ్ ఏ టాబ్లెట్స్ మరియు సమతుల ఆహారం తీసుకోవాలని, వాళ్లు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు ,పప్పు ధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పిండి పదార్థాలు, క్రొవ్వు పదార్థాలు, పాలు గుడ్డు కచ్చితంగా తీసుకుంటే ఐరన్ లోపం నివారించగలమని చెప్పడం జరిగింది, మీటింగ్ అనంతరం గర్భవతులకు శ్రీమంతాలు, ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసనలు, అక్షరాభ్యా సాలు చేయడం జరిగింది, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలగల పదార్థాలను ప్రదర్శించడం జరిగింది , ఫ్రీ స్కూల్ ప్రదర్శన, చేయడం జరిగింది,తదుపరి అందరిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది, ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీవో సుజాత, ఎమ్మార్వో జయశ్రీ, పి హెచ్ సి డాక్టర్ రామకృష్ణ, ఏ సి డి పి ఓ,సువర్ణ ,డిసి, సతీష్, బీసీ, పవన్, సూపర్వైజర్స్ కే రమాదేవి, ఎస్ సరిత, అంగన్వాడీ టీచర్స్ గర్భవతులు పిల్లలతల్లులు పాల్గొనడం జరిగింది.

# గంగమ్మ ఒడిలోకి గణపయ్య

కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో భక్తి శ్రద్దలతో గణపయ్య నిమర్జనం ప్రధానోపాధ్యాయులు కె. బాలచందర్





కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె. బాలచందర్ ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో విద్యార్థులు వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాలచందర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థుల కోరిక మేరకు విగ్నేశ్వరుని ప్రతిష్టాపన పాఠశాలలో ఏర్పాటు చేసుకొని ఐదు రోజులపాటు నిత్యం పూజలు అందుకొని బుదవారం రోజు అధ్యాపక బృందం సహాయంతో భక్తిశ్రద్ధలతో,ఆట పాటలతో,భజనలతో,సౌండ్ సిస్టమ్,బ్యాండ్ మేళంతో విద్యార్థులు,ఉపాధ్యాయులు ప్రశాంతంగా బొజ్జ గణపయ్యను గంగమ్మ ఒడిలోకి నిమజ్జనం చేయడం జరిగిందన్నారు.పదవ తరగతి విద్యార్థులు గణనాథుని లడ్డును 10,101 రూ"లకు స్వాధీన పరచుకొని విద్యార్థులందరికీ తీర్థ ప్రసాదలను అందించారు.అదేవిధంగా 9వ తరగతి విద్యార్థి మల్లేష్ గణపయ్య చేతిలోని పవిత్రమైన పండ్లు ఫలాలు, శాలువను 3,701 రూ"లకు సొంతం చేసుకొని స్వామి వారి దీవెనలు పొందారు.గణనాథుని కరుణాకటాక్షాలు విద్యార్థులపై ఎల్లప్పుడూ ఉండాలని,ఈ సంవత్సరం కూడా పదవ తరగతిలో మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు,అధ్యాపక బృందానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరినారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం గోపాల్,చందర్,బాల్ రాజ్,పాండు,మోహన్, బాలమణి,హరిప్రసాద్,ఘంటసాల పెంటయ్య, హన్మ్య,బాల్య,రాజా, విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలి కుటుంబానికి అండగా స్నేహబలం

భర్త మరణాంతరం ఇబ్బందుల్లోకి వెలిన కుటుంబం సొంత గూడులేక అద్దె ఇల్లే గతిలా....స్నేహి
ఆర్ధిక సహాయం అందజేసి ఆదుకున్న స్నేహితులు
యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 11 ప్రజా గొంతుక ప్రతినిధి.



స్నేహితురాలికి అండగా స్నేహితుల బలం చేకూరింది. భర్త మరణాంతరం ఇబ్బందుల్లోకి వెళ్ళిన కుటుంబాన్ని చిన్ననాటి స్నేహితులే ఆదరించారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బోగారం గ్రామానికి చెందిన గుర్రం పారిజాత, వారి భర్త నరేందర్ ఇటీవల కాలంలో అనారోగ్యం కారణంగా మరణించారు. భర్త మరణాంతరం భార్య పారిజాత, ఇద్దరు పిల్లలను కుటుంబాన్ని పోషించడం ఇబ్బందిగా మారీ తీరని కష్టాల్లోకి వెళ్ళింది. విషయం తెలిసిన చిన్ననాటి స్నేహితులు స్పందించి అండగా ఉంటామని తెలిపి రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, అండగా ఉంటామని తెలిపారు. వారికి అండగా నిలిచిన స్నేహితులలో రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గాదె శోభారాణి, గోగు ఝాన్సీ రాణీ, రాపోలు హేమలత, కూరేళ్ళ నవనీత లు ఉన్నారు. ఇబ్బందుల్లో ఉన్న తన స్నేహితురాలి కుటుంబాన్ని ఆదుకోవడానికి ఎవరైనా ముందుకు వేస్తే 6302945122 ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా అందజేయగలరని కోరారు.

# గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం సమీపంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాయకులు మోత్కూరి సందీప్, గండూరి రమేష్, పోలగాని బాలు గౌడ్, అర్రూరి శివ, మట్టరాజు యాదవ్, దంతాల ప్రదీప్ నాయుడు హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించటం అభినందనీయం అని అన్నారు.గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారువిఘ్నాలను తొలగించే వినాయకుడు ప్రజలందరికీ సుఖ సంతోషాలతో పాటు అనుకున్న లక్ష్యాలను చేరుకునేలా కరుణించాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహణ





మోతేపల్లికొండస్వామి, విజయ్ కుమార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో
వలిగొండ సెప్టెంబర్ 11 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని మెయిన్ రోడ్ లో ని గణేష్ మండపము వద్ద అన్నదాన కార్యక్రమం బుధవారం రోజున మధ్యాహ్నం నిర్వహించిన మోతపల్లి కొండస్వామి విజయ్ కుమార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మెతేపల్లి కొండ స్వామి, విజయ్ కుమార్ గత 35 సంవత్సరాల నుండి మెయిన్ రోడ్ లో వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి వారి సొంత ఖర్చులతో నిర్వహించారు గత 35 సంవత్సరాలుగా ప్రతిసారి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ వినాయక ఉత్సవాలలో భాగంగా వారి కాలనీలో ప్రతి సంవత్సరం వినాయక విగ్రహం ఏర్పాటు చేసి అంగరంగ వైభవంగా వినాయకుని పూజలు నిర్వహించి ప్రతిరోజు పూజా కార్యక్రమం నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ నవరాత్రుల తరువాత వినాయక నిమజ్జనం చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమమును కొండా స్వామి విజయ్ కుమార్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతున్నది ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కాలనీ యువకులు తదితరులు పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# ప్రత్యేక పూజలు చేసిన తహసిల్దార్ రమేష్ బాబు

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి. అన్ని దానాల లో కెల్లా అన్నదానం గొప్పది. జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబు.
మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట బస్టాండ్ దగ్గర హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేశుడి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, ప్రజలకు సకల శుభాలు జరిగి విఘ్నాలు తొలగిపోవాలంటే ఆ గణేశుడి ని భక్తిశ్రద్ధలతో పూజించాలని ఆయన సూచించారు. నవరాత్రి ఉత్సవాలను శాంతిభద్రతల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో భక్తి పాటలు భజనలు చేస్తూ భక్తులు ఈ నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం హనుమాన్ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఆయన అన్నారు. లేనివారికి పెడితే పుణ్యం వస్తుందని అన్నాన్ని వృధా చేయొద్దని ఆయన కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ సర్వేయర్ మనోజ్ కుమార్ రెవెన్యూ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాల్లో భక్తి ఎక్కడ? కానీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
చర్ల మండల విఘ్నేశ్వర మంటప నిర్వాహకులకు అభినందనలు
ఏకదంతం మహాకాయం తప్తకాంచనసన్నిభమ్ లంబోదరం విశాలాక్షం వందేహం గణనాయకమ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం భజన పాటలు వినిపించాల్సిన మండపాల్లో ఐటమ్ సాంగ్స్ వినబడుతున్నాయి. మరికొందరైతే యువతులతో అసభ్యకరమైన డ్యాన్స్ చేయిస్తున్నారు మద్యం తాగి అసభ్యకర డాన్సులు నిమజ్జన ఉత్సవాల్లో స్టెప్పులేస్తున్నారు. కొన్ని చోట్ల రాజకీయ నాయకులు, హీరోలు, క్రికెటర్ల రూపాల్లోవిగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. కానీ చర్ల మండలంలోని విఘ్నేశ్వర మంటపాలదగ్గర సినిమా పాటలు పెట్టకూడదని నిర్ణయం తీసుకొని ఆనిర్ణయానికి కట్టుబడి ఉంటూ కేవలం భగవంతుని పాటలు మాత్రమే వినిపిస్తూ భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తున్న విఘ్నేశ్వర మంటప నిర్వాహకులందరి కీ ముఖ్యంగా ముత్యాలమ్మ గుడి దగ్గర విజయ గణపతి ఉత్సవా కమిటీ కి గణేష్ నగర్ ఉత్సవ కమిటీ కి చర్లమండల గ్రామస్తుల తరఫున మరియు భక్తుల తరపున కృతజ్ఞతలు. అలాగే ఏటేటా మొక్కవోని దీక్షతో వినాయకచవితి నవరాత్రులను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహిస్తూ సనాతనధర్మ వైభవాన్ని నిలబెడుతున్న మీ అంకితభావానికి అభినందనలు. ఇలాగే ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రులు ఇంకా ఘనంగా జరుపుకోవాలని చర్ల మండల సనాతన ధర్మ కమిటీ కోరుకుంటుంది.

# గీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక చేయూత

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం లోని పోతిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన కీర్తిశేషులు బొంగోని రాజయ్య వృత్తిరీత్యా గీత కార్మికుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, కీర్తిశేషులు రాజయ్య కుమారుడైన బొంగోని రమేష్ ఓదార్చి వారి కుటుంబానికి 5,000/-ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దసారపు ప్రభాకర్, నర్సింగాపూర్ మాజీ సర్పంచ్ గంగాడి సౌజన్య- తిరుపతిరెడ్డి, ఇల్లంతకుంట మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి,లక్ష్మక్కపల్లి మాజీ ఉపసర్పంచ్ ఎం.సమ్మిరెడ్డి,అమృత,ప్రభాకర్,సముద్రాల బిక్షపతి,మద్రి రవి,సమీండ్ల ప్రకాష్,తిప్పని సమ్మయ్య పోతిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ చేపూరి మొగిలి, మాజీ ఉపసర్పంచి తిప్పని సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు

మహిళల భద్రతే షి టీమ్ లక్ష్యం. విద్యార్థులు సెల్ఫోన్, డ్రగ్స్ కు దూరంగా ఉండాలి.
మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తాం. షి టీమ్ అధికారి శ్రీలత, పట్టణ సిఐ వరగంటి రవి.
ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్




మహిళల భద్రతే షి టీమ్ లక్ష్యమని మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారికి అండగా షి టీమ్ అందుబాటులో ఉంటుందని విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో షీ టీం అధికారి శ్రీలత పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల కాకతీయ మహిళ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, మహిళల పట్ల ఎవరు అసభ్యకరంగా ప్రవర్తించ కూడదని అలా చేస్తే వారికి చట్టంలో కఠినమైన శిక్షలు ఉంటాయని వారు తెలిపారు. మహిళలకు అండగా షి టీం ఎప్పుడూ పనిచేస్తూ ఉంటుందని ఏ సమస్య వచ్చిన స్థానిక పోలీసులకు గాని షీ టీం అధికారులకు సమాచారం అందిస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. విద్యార్థి దశ నుండే కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుకుంటే భవిష్యత్తు బంగారు బాటలో ఉంటుందని మిమ్మల్ని కష్టపడి చదివిస్తున్న మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకోని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఇప్పటినుండే కష్టపడి చదువుకోవాలని వారికి సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా ఉండాలని డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని అంతేకాకుండా సెల్ఫోన్ కు ఎంత దూరంగా ఉంటే అంత భవిష్యత్తు ఉంటుందని వారు తెలిపారు. సెల్ఫోన్ వాడకం ద్వారా మంచి ఎంత ఉందో అంతకంటే ఎక్కువగా చెడు ఉంటుందని కాబట్టి సెల్ఫోన్ అవసరాన్ని బట్టి మాత్రమే వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. మీకు ఎప్పుడు ఎలాంటి సమస్యలు ఉన్నా మీ తల్లిదండ్రులకు కానీ మీ గురువులకు లేదా స్థానిక పోలీసులకు షీ టీం సభ్యులకు తెలపాలని వారు ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం గల పార్టీగా బిజెపి

నిర్మలా దేవి బిజెపి మహిళ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్




ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం కలిగిన రాజకీయ పార్టీగా బిజెపి ఉన్నదని మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలా దేవి అన్నారు. జమ్మికుంట పట్టణంలో బీజేపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది. పెద్ద ఎత్తున యువత జమ్మికుంట పట్టణంలో బిజెపి సభ్యత్వం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలాదేవి మాట్లాడుతూ దేశంలో ఉన్న అత్యధిక రాజకీయ పార్టీలు కొంత మంది వ్యక్తుల మీద ఆధారపడి ముందుకు వెళ్తాయని,కానీ బీజేపీ పార్టీ కార్యకర్తల పార్టీ అని, ఇది ఒక వ్యక్తి మీద ఆధారపడి నడిచే పార్టీ కాదని, సమిష్టి నిర్ణయం ప్రకారం ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి ప్రతి కార్యకర్త సభ్యత నమోదు చేసుకోవాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ (నరేంద్ర మోడీ) ప్రభుత్వం గత పది సంవత్సరాలలో దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడంలో సఫలీకృతం కావడం జరిగిందని తెలియజేశారు.అన్ని వర్గాల ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా మోడీ పరిపాలన వున్నదని నిర్మలాదేవి కితాబిచ్చారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని, వారు ఎన్నికల సమయంలో చెప్పిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని దుయ్యబట్టారు.ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో పూర్తిగా కనుమరుగు అయిందని అన్నారు. తెలంగాణ ప్రజలకు అండగా బిజెపి పార్టీ వున్నదని, తెలంగాణ ప్రజలు కూడా బిజెపి తెలంగాణలో అధికారం రావాలని కోరుకుంటున్నారని,దానికి నిదర్శనమే మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి వచ్చిన ఓట్లు,సీట్లు అని అన్నారు. ఈ ప్రాంత పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్నారని, వారు ఈ ప్రాంత అభివృద్ధి తో పాటు కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటారని నిర్మల దేవి భరోసా ఇచ్చారు.బీజేపీ కార్యకర్తలు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పెద్ద ఎత్తున బిజెపి సభ్యత్వం చేయాలని సూచించారు.తటస్థంగా ఉన్న వ్యక్తులను,ముఖ్యంగా యువతను, మహిళలను,రైతులను,కార్మికులను పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేయించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి నిర్మల దేవి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, కైలాస కోటి గణేష్, కొలకని రాజు, మోతే స్వామి, అప్పం మధు యాదవ్, ఇటికల స్వరూప, కొమ్ము అశోక్, మేక సుధాకర్ రెడ్డి, మోడెం రాజు, బల్సుకురి రాజేష్, గిరవేణి విజేందర్, గండికోట సమ్మయ్య, కొండ్లె నాగేష్, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుపా రాణి, ఉడుగుల రవికుమార్, రెవెలి శీను, ముకుందం సుధాకర్, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, పొన్నగంటి రవికుమార్, మాదాడి సమ్మిరెడ్డి, మంతిని అశోక్ తాళ్లపల్లి తిరుపతి, గట్టు రాకేష్,పోలు వెంకటేష్,పోలు అన్నమయ్య,ఆకుల పోశయ్య,దార కృష్ణ చందా మహేందర్,కేశ స్వరూప,మైస భాగ్య,ఇజిగిరి రవీందర్,నెల్లి రాజు, ఏ రామస్వామి,మైస లక్ష్మి,కోడూరి శ్రీకాంత్,మేడిపల్లి మహేష్ మిల్ పూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల డిమాండ్లను పరిష్కరించలేని కాంగ్రెస్ ప్రభుత్వం

21మంది విద్యార్థులపై అక్రమ కేసులు
ఏబివిపి రాష్ట్ర నాయకులు కోడి అజయ్..
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




ఏబివిపి కార్యకర్తలపై కేసులు పెట్టి, లాఠీలతో దాడి చేసినంత మాత్రానా విద్యార్థి ఉధ్యమాన్ని ఆపలేరని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర నాయకుడు కోడి అజయ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం స్థానిక ఏబివిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అజయ్ మట్లాడుతూ,, శాతావాహన యూనివర్సిటీకి రెగ్యులర్ వైస్ చాన్సలర్ నియమించాలని, సమస్యలు పరిష్కరించాలని నిరసన కార్యక్రమం నిర్వహించగా, విద్యార్థుల డిమాండ్లను పరిష్కరించలేని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా 21మంది విద్యార్థులపై అక్రమ కేసులు బనాయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్, కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసల సాయివిష్ణు, నగర కార్యదర్శి బమండ్ల నందు తదితరులను అర్ధరాత్రి జైలుకు పంపడం తెలంగాణాలో విపత్కర పరిస్తితులకు అద్దం పడుతోందన్నారు. 15 రోజుల్లో వీసీల నియామకం పూర్తి చేస్తామని మాటచ్చి తప్పించుకు తిరుగుతున్న రేవంత్ రెడ్డి, ఇచ్చిన హామీలు అమలు చేయమన్నందుకు విద్యార్థి నాయకులనెలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. వీసీల నియమకం చేపట్టకపోతే సచివాలయం ముట్టడిస్తామని అజయ్ హెచ్చరించారు. ఏబీవీపీ విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఏబీవీపీ నాయకులకు కేసులు కొత్తకాదని, విద్యారంగ సమస్యలు పరిష్కారించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు అంజన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మధు, రంజిత్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఓ కార్యాలయం సమావేశ హాల్ తాత్కాలిక గోదాం లో భద్రపరచిన వివి ప్యాట్ లు,

కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక




ఆర్డీఓ కార్యాలయం సమావేశ హాల్ తాత్కాలిక గోదాం లో భద్రపరచిన వివి ప్యాట్ లు, కలెక్టరేట్ రూమ్ నెంబర్ 33 లో భద్రపరచిన అదనపు మరియు శిక్షణ నిమిత్తం వాడిన ఈ.వి.యం లను వనపర్తి తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్మించిన శాశ్వత ఈ.వి.యం గోదాంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో భద్రపరచడం జరిగిందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం ఉదయం అదనపు కలక్టర్ రెవెన్యూ యం. నగేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న తాత్కాలిక గోదాం ను తెరచి అందులో ఉన్న వి.వి.ప్యాట్ లను తరలించేందుకు చర్యలు చేపట్టారు. అదేవిధంగా రిపేరులో ఉన్న ఒక కంట్రోల్ యూనిట్, 9 వివి ప్యాట్ లను రిపేరు చేయించే నిమిత్తం హైదరాబాద్ లోని ఈ.సి. ఐ.ఎల్ కు పంపిస్తున్నట్లు తెలియజేశారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్లు కిషన్ , చాంద్ పాషా, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, పార్టీ ప్రతినిధులు కాంగ్రెస్ నుండి వెనాచారి, బి. జె.పి నుండి బి.కుమారస్వామి, భారస నుండి సయ్యద్ జమీల్ , సి.పి.యం. నుండి పరమేశ్వర చారి, టిడిపి నుండి కే. శంకర్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో బిజెపిని పటిష్టం చేయడమే లక్ష్యం.. ఆరుట్ల దశమంత రెడ్డి...

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట//



నర్మెట్ట మండల కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంచేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రతిబూతు లో 200 మంది సభ్యత్వం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు డా ఆరుట్ల దశమంత్ రెడ్డి అన్నారు.బుధవారం బీజేపీ మండల కన్వీనర్ సొక్క%శీ% అనిల్ కుమార్ గారి అధ్యక్షతన జరిగిన శక్తి కేంద్ర ఇంఛార్జ్ ల సమావేశంలో ముఖ్య అతిథిలుగా బిజెపి జిల్లా అద్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత్ రెడ్డి,జిల్లా సభ్యత్వ ఇంచర్జ్ కడమంచి రమేష్ పాల్గొని మాట్లాడాతూ పల్లెపల్లెన మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రజలను మమేకం చేసి పార్టీని బలోపేతం చేస్తూ ప్రతి బూత్ లో 200 మెంబర్షిప్ తప్పక చేయాలని,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తెలుపుతూ అత్యధిక మెంబర్షిప్ చేయాలన్నారు,వికసిత్ భారత్ కేవలం బిజెపి ద్వారానే సాధ్యం అవుతుందన్నారు.భారత్ విశ్వ గురువుగా మోదీ సారథ్యం లో అవతరించిందని,దానిని నిలబెట్టలంటే ప్రజలు బిజెపి ని ఆదరించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ కొంతం శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్స్ లు శివరాజ్ యాదవ్,దుబ్బ రాజశేఖర్,మండల అధ్యక్షులు రంగు మురళి,మండల కో కన్వీనర్ చెవుల రాజు, మరియు శక్తి కేంద్ర ఇన్చార్జ్ లు,సహ ఇంచార్జ్ లు ,మండల వివిధ మోర్చల అద్యక్షులు,బూత్ అద్యక్షులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నుండి చీరలు గాజులు మొదలవ్వాలి.

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



నాడు కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి నుండే చీరలు గాజులు సంస్కృతి మొదలవ్వాల ని కరీంనగర్ జిల్లా ఫిషర్మెన్ కాంగ్రెస్ చైర్మన్ బండి మల్లేష్ అన్నారు టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు గాజులు చీరలు వేసుకోవాలన్న కౌశిక్ రెడ్డి మాటల పై బండి మల్లేష్ ఘాటు గా స్పందించారు గత అసెంబ్లీ ఎన్నికల్లో భార్యను కూతుర్ని అడ్డుపెట్టుకొని కౌశిక్ రెడ్డి శవ యాత్ర రాజకీయం చేసి శవాలపై పేలాలు ఏరుకున్నట్లు ఎన్నికల్లో గెలిపించకుంటే కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటాం అని ఓట్లు అడుక్కున్నారని అలా గెలిచి కౌశిక్ రెడ్డి గెలుపే కాదని ప్రజాస్వామ్యాన్ని ఎలక్షన్ నిబంధనల్ని తుంగలో తొక్కిన వ్యక్తి నీతులు చెపుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు గా ఉంది అని ఇతనికి ఎమ్మెల్యేల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మల్లేష్ అన్నారు గత కెసిఆర్ ప్రభుత్వం 38 మంది ఇతర ఎమ్మెల్యేలను అంగట్లో పశువుల్లాగా కొన్నందుకు ముందు కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు కు గాజులు చీరలు సంస్కృతి హుజురాబాద్ నియోజకవర్గం నుండి ప్రారంభించాలి ని ప్రజలు కోరుకుంటున్నారని అందుకు కౌశిక్ రెడ్డి సిద్ధంగా ఉండాలని బండి మల్లేష్ అన్నారు.

# ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 11 ప్రజా గొంతుక ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 15.న నల్లగొండ సెంటర్లో క్లాకు. టవర్ దగ్గర. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను విజయవంతం చేయాలి అందుకు జిల్లా వ్యాప్తంగా. ఉన్న ఉద్యమకారులు ఉదయం 10 గంటలకు. హాజకావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సీనియర్ నాయకులు శీలం స్వామి వలిగొండ మహిళా కమిటీ అధ్యక్షురాలు గంధ మల్ల. మల్లమ్మ..లు. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి రూ.25వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా జార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లుగానే మన రాష్ట్రంలో అమలు చేసి ఉద్యమకాలం గౌరవించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారన్నారు

# కొనసాగుతున్న ఉద్యోగుల నిరసన

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు హుజురాబాద్ డివిజన్ ఆఫీస్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు మారేపెల్లి సంజీవరావు,హుజురాబాద్ డివిజన్ సెక్రటరీ సొల్లు లక్ష్మణ్,హుజురాబాద్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రౌతు.వేణుగోపాల్, సీనియర్ నాయకులు తలగంప.రాములు, గుల్లి.రవీందర్, ఈక్య నాయక్, మాడుగుల.ఆనందం,తాళ్ల యాదగిరి, పుల్లూరి.సంపత్ కుమార్, రౌతు. మోహన్, మహేశ. తిరుపతి, పరమేష్,నర్సయ్య, రమేష్,అజ్మీరా.శ్రీనివాస్, రాజేందర్, సంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో మిన్న




ప్రజా గొంతుక న్యూస్,సూర్యాపేట: అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో మిన్న అని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. గణేష్ నవరాత్రుల్లో భాగంగా బుధవారం ఐదో రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 45వ వార్డు శ్రీ వాసవి కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదా న దాతగా వ్యవహరించి భక్తుల అన్న ప్రసాద వితరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో పవిత్రమైంది అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా 45వ వార్డులు వినాయక విగ్రహాలు నెలకొల్పడంతో పాటు ఎక్కువగా అన్నదానాలకు ప్రాముఖ్యతనిస్తూ ఆర్థికంగా సహకరిస్తున్నామని తెలిపారు. కుల మతాలకతీతంగా జరుపుకొని వినాయకుని పండుగలో అన్నదాన దాతగా వ్యవహరించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ నెల 16న జరిగే గణేష్ నిమజ్జోత్సవాన్ని శాంతియుతంగా జరుపుకొని సూర్యాపేటలో 45 వార్డు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకొని నడుచుకోవాలని అన్నారు. వినాయకుని ఆశీస్సులతో 45వ వార్డు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్జి నాగేందర్, మిట్టపల్లి రమేష్, నగిరి సుదర్శన్, నల్లపాటి రమేష్, తేడ్ల యాదగిరి, యమ సందీప్, యమ లక్ష్మీనారాయణ, శిరీష, శ్రీదేవి, జ్యోతి, కలకోట నరసయ్య,రేవతి, దేవరశెట్టి సురేష్, గుమ్మడి వెల్లి సత్యనారాయణ, గుండా శంకర్, అనురాధ,రాధిక తది తరులు పాల్గొన్నారు..

# చేనేత హస్తకళ మేళాను సద్వినియోగం చేసుకోవాలి.

మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



చేనేత హస్తకళ మేళాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. పట్టణంలోని డీసీఎంఎస్ కాంప్లెక్స్ మహాలక్ష్మి కళ్యాణ మండపంలో శ్రీ కళాకృతి చేనేత హస్తకళ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత, హస్తకళ ప్రదర్శనను బుధవారం ఆమె ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన స్టాళ్లను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, జైపూర్ కాటన్ ప్రింటింగ్ వస్త్రాలతో పాటు హైదరాబాద్ బ్లాక్ ప్రింటింగ్ శారీస్, బెంగాలి కాటన్, మంగళగిరి నారాయణపేట, దర్మవరం, పోచంపల్లి, మధ్యప్రదేశ్, టస్కర్, భాగలపూరి స్కిల్ చీరలు, లక్నో చీరలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. డ్రస్ మెటీరియల్ కలంకారి మంగళగిరి, చీరాల, పోచంపల్లి, నారాయణపేట అందుబాటులో ఉన్నాయని చెప్పారు. హస్తకళా వస్తువులు, హైదరాబాద్ ముత్యాలు, ఆభరణాలు, గోల్డ్ కవరింగ్ ఆభరణాలు, చెక్కబొమ్మలు, వుడ్ కార్వింగ్, సారంగపూర్ వుడ్ ఐటమ్స్, జైపూర్ పెయింటింగ్స్, తిరుపూర్ గార్మెంట్స్, లాక్‌బాంగిల్స్, హెర్బల్ పౌడర్స్, బ్లాక్ అండ్ వైట్ మెటల్ బొమ్మలున్నాయన్నారు. ఉత్తరప్రదేశ్ సారంగపూర్ చెక్క సామాగ్రి, పోచంపల్లి దుప్పట్లు, మీరట్ ఖాదీ రెడీమేడ్ దుస్తులు ఉన్నాయన్నారు. వినియోగదారులకు నేరుగా ఉత్పత్తి దారుల నుంచి తక్కువ ధరకు అందించటమే తమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఇట్టి మేళా ఈ నెల 25 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశం వినియోగదారులు ఉపయోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో జూపాక సింగిల్ విండో సభ్యులు కంకణాల రమేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరి కి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండడం వల్లనే ఆ వ్యాధిని అంతం చేయవచ్చునని, ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ డిఎస్ఆర్సి కౌన్సిలర్ బత్తుల బబిత అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని లారీ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులచే ఎయిడ్స్ పై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ బబిత మాట్లాడుతూ వృత్తిలో భాగంగా చాలా రోజులపాటు ఇంటిని వదిలి సుదూర ప్రదేశాలకు వెళ్లవలసి వస్తుందని, అలాంటి సమయంలో పర స్త్రీలతో కలవడం వల్ల హెచ్ఐవి వచ్చే అవకాశాలు ఉన్నాయని డ్రైవర్స్ కు తెలియజేశారు. హెచ్ఐవి సోకిన వ్యక్తులు అధైర్య పడకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించుకొని సరియైన మందులు వాడడం ద్వారా ఆ వ్యాధిని పెరగకుండా చూడవచ్చునని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్ఐవి ఎయిడ్స్ పై ప్రత్యేక దృష్టి సారించి అనేకమైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండి మంచి ఆరోగ్యంతో పాటు మంచి కుటుంబాన్ని ఏర్పరచుకొని ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని దీని ద్వారా మన శరీరంలో ఉన్న రుగ్మతల గురించి తెలుసుకునే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నగంటి మల్లయ్య, అధ్యక్షులు రామస్వామి, ప్రధాన కార్యదర్శి రియాజ్ తోపాటు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రుల సందర్భంగా మహా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



జమ్మికుంట పట్టణం 24వ వార్డు, గణేష్ నగర్ లో గణపతి నవరాత్రుల ఉత్సవం సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని రాజేష్ ఠాకూర్, రాకేష్ ఠాకూర్, ల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇటుకల స్వరూప, గర్రెపల్లి నిరూపరాణి,ఇల్లందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ నగర్ లో ఉన్న డ్రైనేజీ వెడల్పు చేయండి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



పెద్దపల్లి సుభాష్ నగర్ లో ఉన్న తెల్ల కళ్ళు దుకాణం పక్కన ఉన్న డ్రైనేజీ పెద్దపల్లి మొత్తం డ్రైనేజీ నీరు కానీ, వర్షం నీరు కానీ ఆ డ్రైనేజీ నుంచే వెళ్లడం జరుగుతుంది. అది ఒకప్పుడు 22 ఫీట్లు ఉన్న డ్రైనేజీని ఇరువైపులా ఉన్న వారు వెడల్పుగా ఉన్న డ్రైనేజీని చిన్నగా చేసి దానిపై సిసి రోడ్డు వేసి దాన్ని వెనక వైపు, ఇరువైపులా ఉన్న వారు రోడ్డుగా వాడుకుంటున్నారు. వర్షం వస్తే నీరు అగకుండా ఉండాలంటే డ్రైనేజీ పై ఉన్న సిసి రోడ్డును తీసి ఓపెన్ చేస్తే తప్ప నీరు పోయే పరిస్థితి లేదు. దీనిని దృష్టిలో ఉంచుకొని 23 సెప్టెంబర్ /2019 లో కూడా పబ్లిక్ మూత్రశాలలు కావాలని దానిపైనే కట్టాలని మేము అప్పుడు ఉన్న కలెక్టర్ కి లెటర్ పెట్టడం జరిగింది. అప్పుడున్న ప్రభుత్వం పట్టించుకోలేదు కావున హైడ్రా రూపంలో మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కబ్జా చేసిన వాటిని కూల్చి వేస్తున్నారు. కాబట్టి అది పెద్దపల్లి అందరి సమస్య కాబట్టి వెంటనే సమస్యను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జె అరుణ శ్రీ కీ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొంకూరి కైలాసం.నరేష్.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిపి జితేందర్ ను కలిసిన ప్రజాకవి సత్యంగౌడ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

హుజురాబాద్ పట్టణానికి చెందిన



ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన డిజిపి డాక్టర్ జితేందర్ ను మానవ విలువల పరిరక్షణ సేవా సంస్థ జాతీయ అధ్యక్షులు ప్రజాకవి రచయిత సాహితివేత్త నాగుల సత్యం గౌడ్ హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకేను అందజేసి, పట్టు శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రజాకవి సత్యంగౌడ్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చట్టపరిధిలో మెదిలి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలనే ఉద్దేశంతో ఫ్రెండ్లీ పోలీస్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు మనం ఏర్పరచుకున్న విలువలు కాపాడుకుంటు విలువైన పౌరులుగా ఎదగాలన్నారు. ప్రతి పౌరుడు దేశ రక్షణలో, సమాజ సేవలో తన వంతు పాత్రను సమర్థవంతంగా పోషించి సమాజ సేవలో భాగస్వాములు కావాలని సత్యం గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ మనపల్లి సుబ్రహ్మణ్యం, జై జవాన్ జై కిసాన్, భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబిసిడి ఆర్గనైజేషన్ పలు విలువలు పెంపొందించే సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు ఖదరి వెంకటరమణారావు పాల్గొన్నారు.

# మద్యం ప్రియులకి అడ్డా గా మారిన హెలీప్యాడ్

హెలిప్యాడ్ ను సైతం వదిలిపెట్టని మద్యం ప్రియులు%

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్





కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో నాయిని చెరువు కట్ట పైన మొన్న జరిగిన ఎన్నికల నేపథ్యంలో కేంద్ర మంత్రులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రులు హెలిప్యాడ్ దిగడానికి నాయిని చెరువు కట్టపై స్థలాన్ని కేటాయించడం జరిగింది. అటువంటి నేలపైన ప్రతిరోజు సాయంత్రం వేళ చాలా రోజుల నుండి మద్యం సేవించడానికి అడ్డగా మారిన హెలిప్యాడ్, యువత రాత్రి అయితే చాలు నాయిని చెరువు కట్ట పైన మద్యం సేవించి బర్త్డే పార్టీలు చేసుకుంటూ మద్యం బాటిల్లను హెలిప్యాడ్ స్థలంలోనే పగలకొడుతూన్నారు ఇదే చెరువుకట్టపై క్రీడా మైదానం కూడా ఏర్పాటు చేయడం జరిగినది, ప్రతి సంవత్సరం మహిళలు పిల్లలు ఈ స్థలంలో సద్దుల బతుకమ్మ ఆటలు ఆడడం జరుగుతుంది గణేషుని నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గణనాథులను నాయిని చేరువు లోనే నిమజ్జనం చేయడానికి ఇదే చెరువు కట్ట మీది నుండి క్రేన్ ద్వారా నిమజ్జనం చేసుకోవడం జరుగుతుందని జమ్మికుంట పట్టణంలోని ప్రజలు ప్రతి ఒక్కరు ఇక్కడికి చేరుకుంటారని నిమజ్జనంలో భాగంగా కాళ్లకు చెప్పులు లేకుండా ప్రజలు భక్తిశ్రద్ధలతో వస్తారు కాబట్టి మద్యం బాటిళ్ల పగలగొట్టడం వలన ప్రజలకు గాయాలు అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పోలీస్ అధికారులు స్పందించి ఇట్టి పవిత్ర ప్రదేశంలో మద్యం సేవించకుండా పోలీసులు నిఘా ఏర్పాటు చేసి కట్టడి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# వినాయక విగ్రహాల నిమజ్జనానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



వనపర్తి జిల్లావినాయక విగ్రహాల నిమజ్జనానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో నిమజ్జన ప్రక్రియ పై సమీక్ష నిర్వహించి బాధ్యతలు అప్పగించారు. వినాయక చవితి నుండి 5, 7,9,11వ రోజు నిమజ్జనం జరుగుతాయని, స్థానికంగా ఉన్న నల్ల చెరువు, రంగాపూర్ లో ఎక్కువగా నిమజ్జనం చేస్తారు కాబట్టి రెండు చోట్ల నిమజ్జనానికి కావల్సిన ఏర్పాట్లు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. రెండు భారీ క్రెన్ లు, కొక్కే లు, విద్యుత్ సౌకర్యం, మైక్ సిస్టం, బారికేడింగ్ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ చూసుకోవాలని సూచించారు. 20 మంది గజ ఇతగాళ్లను పెట్టల్సిందిగా మత్స్య శాఖ అధికారిని ఆదేశించారు. ఫైర్ ఇంజన్, లైవ్ జాకెట్, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఫైర్ ఆఫీసర్ ను ఆదేశించారు. వైద్య శాఖ ద్వారా 108 వాహనం, ప్రథమ చికిత్స ఏర్పాట్లు అందుబాటులో ఉండాలని వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. విద్యుత్ దీపాలు, జనరేటర్ ఉండాలని సూచించారు నిమజ్జనానికి మధ్యాహ్నం 12 గంటల నుండి విగ్రహాల తరలింపు ప్రారంభం అయ్యే విధంగా, శాంతి భద్రతల బాధ్యతలను పోలీస్ శాఖకు అప్పగించారు.నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా జరగాలని ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయి రిలీవ్ కానీ టీచర్లను విడుదల చేయాలి...!

ఎస్ టీ యూ జిల్లా అధ్యక్షులు పి ఆర్ శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



ఈ మధ్య జరిగిన ఉపాధ్యాయ బదిలీలలో బదిలీ అయి రిలీవ్ కాకుండా యధా స్థానంలో కొనసాగుతున్న టీచర్లను వెంటనే రిలీవ్ చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్, కట్టా రవీంద్రాచారి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జమ్మికుంట మండలంలో రాష్ట్ర కార్యదర్శి సానకిషన్ తో కలిసి సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీ పొందిన టీచర్లను వెంటనే విడుదల చేయాలని ఆన్ లైన్ సాంకేతిక క తప్పిదాలతో బదిలీ అయిన వారి తప్పిదాలను సవరించి వారికి న్యాయం చేయాలని అవకాశం కల్పించాలని వారు పేర్కొన్నారు.ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సర్వీస్ పర్సన్ల నియమాలకు సంబంధించి నిధులు, నిబంధనలు విడుదల చేయాలని , అకాడమిక్ ఇయర్ ప్రారంభమై నాలుగు మాసాలు కావస్తున్న దరమిలా వెంటనే స్కూల్ గ్రాంట్ మంజూరు చేయాలని, నాణ్యమైన విద్య అందించేందుకు రెగ్యులర్ పర్యవేక్షణ అధికారులను నియామకం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. జమ్మికుంట మండలంలో అన్ని పాఠశాలలో సభ్యత్వం నిర్వహించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి ఆర్ శ్రీనివాస్, కట్టా రవీంద్రాచారి, రాష్ట్ర కార్యదర్శి సానకిషన్ , జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, శెట్టి రాజమౌళి, నేరుపాటి ఆనంద్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రజాక్ పాషా, పురుషోత్తం మూర్తి, జిల్లా మండల నాయకులు మేడుదుల నాగరాజు, దేవుని రఘు, సంతోష్ మహేందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, కార్యవర్గ సభ్యులకు సన్మానం.

మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో,

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 11:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా పాత్రికేయులు కృషి చేయవలసిన అవసరం ఉన్నదని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పి నవీన్ కుమార్ గుప్తా అన్నారు మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివంపేట లోని మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త ఆధ్వర్యంలో శివంపేట మండల అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ తో పాటు నూతన కార్యవర్గాన్ని ఘనంగా శాలువాలతో సన్మానించి అభినందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించే విధంగా ఆ పాత్రికేయులు కృషి చేయవలసిన అవసరం ఉన్నదని సమాజానికి ఆదర్శంగా ఉండాలని ఆయన అన్నారు. శివంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా రాజపేట వెంకటేష్,ప్రధాన కార్యదర్శిగా గోవింద్ చారి,ఉపాధ్యక్షులు బాసంపల్లి నర్సింలు గౌడ్, కార్యదర్శి రాజపేట నాగేష్,కొండ సంపత్ చారి, శెట్టిపల్లి వెంకటేష్, కోశాధికారి షబ్బీర్,ప్రచార కార్యదర్శి సానే ఆనంద్,సలహాదారులుగా దొడ్లే సంతోష్, కొంతన్ పల్లి సత్యనారాయణ గౌడ్, కార్యవర్గం గణేష్ కుమార్ చారి, ఎండి ఖదీర్ బాలు నాయక్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులుగా పి పద్మాచారి, సందీప్ ఆర్ శ్రీకాంత్,ప్రవీణ్,వెంకటేశం తో పాటు సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించి అభినందించారు.సన్మానించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బీచ్కుంది అంజయ్య, వారాల గణేష్, ఎండి దావూద్, బిజిలిపురం సత్తయ్య, ఇసారపు శ్రీనివాస్ గౌడ్, వజ్జ శీను, వర్రె మల్లేష్ యాదవ్, ఆచారి, గౌరీ శంకర్, వెంకటేశం,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ స్కూల్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి....

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నైట్ డ్యూటీ టీచర్లు విధులకు తప్పనిసరిగా హాజరు కావాలి

ప్రతి 10వ తరగతి విద్యార్థికి కనీసం 8.0 పైగా జీపీఏ వచ్చేలా కార్యాచరణ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలోనే సంక్షేమ గురుకుల పాఠశాలల్లో అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ గురుకుల పాఠశాలలు వసతి గృహాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, వసతి గృహాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అవసరమైన మౌలిక వస్తువుల కల్పన మొదలగు చిన్నచిన్న పెండింగ్ పనులు పది రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.సంక్షేమ హాస్టల్స్, వసతి గృహాలలో నైట్ డ్యూటీ వచ్చే ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాస్టల్లో వద్ద విధులు నిర్వహించాలని, హాస్టల్ వార్డెన్లు 24 గంటల పాటు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. సంక్షేమ వసతి గృహాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు సాయంత్రం ప్రత్యేక తరగతుల నిర్వహించి విద్యార్థులకు ఉన్న చిన్న సందేహాలను నివృత్తి చేయాలని, 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి 10వ తరగతి విద్యార్థి కనీసం 8.0 పైగా జీపీఏ తో ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నాగలెశ్వర్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ , డిపిడిఓ కవిత, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లు, సంబంధిత అధికారుల, తదితరులు పాల్గొన్నారు.

# సాయి నగర్ కాలనీలో గణనాథుని మండపం వద్ద అన్న ప్రసాద కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి రోడ్ లో ఉన్న సాయి నగర్ కాలనీవాసులు తమ కాలనీలో వినాయక చవితి సందర్భంగా వినాయకుని ప్రతిష్టించారు ఈరోజు వినాయకుని వద్ద భక్తులు ఘనంగా పూజలు చేశారు అనంతరం అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వచ్చి అన్న ప్రసాదము భక్తులకు పెట్టారు చైర్మన్ మాట్లాడుతూ అన్నదానం మహా గొప్పది అన్నదానం నా చేతుల మీద జరగడం తనకెంతో సంతోషం కలిగిందన్నారు అలాగే సాయి నగర్ భక్తులని అభినందించారు ఈ కార్యక్రమంలో శ్రీసాయి నగర్ భక్తులు చింతకింది లక్ష్మయ్య గౌడ్ జయమ్మ చింతకింది శ్రీనివాస్ గౌడ్ మమత మరియు అన్నదాన ప్రభు అనంతరం నరసింహా అనసూయ మరియు బాలగోని మల్లేష్ గౌడ్ వరలక్ష్మి చిలువేరు సత్యనారాయణ వాణి ఏర్పుల అరుణ్ కుమార్ వెన్నెల వేణు యాదవ్ లక్ష్మీ ప్రసన్న బొంగు ప్రవీణ్ పద్మిని కృష్ణ హరికృష్ణ లావణ్య నీలిగొండ రఘు ఉమా కొండూరు రాజు రమ్య అరిగే లింగస్వామి వాణిశ్రీ చిలువేరు సైదులు సరిత భావనల వెంకటేష్ కవిత రిటైర్డ్ డి ఐ జి శ్రీ అనంత శర్మ వీర రాజు శ్రీవాణి రోడ్డ శ్రీనాథ్ సూరి వినయ్ శ్రీ కార్తీక్ సంధ్య బాల అంజయ్య వసంత ఎర్ర లింగస్వామి పుష్పలత తదితరులు పాల్గొన్నారు

# శ్రీ అక్షర గ్రామర్ స్కూల్ గణేశుని నిమజ్జనం




ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ సెప్టెంబర్ 11

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని దేశాయిపల్లి క్రాస్ రోడ్డులో గల శ్రీ అక్షర గ్రామర్ స్కూల్లో వెలిసిన గణేషుడు ప్రతిరోజూ విద్యార్థులతో పూజలందుకున్నడు, ఐదవ రోజు గణపయ్య నిమర్జనం వేడుకలను పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ఐదు రోజులుగా పూజలందుకున్న గణపయ్య చివరిరోజు ప్రత్యేకమైన పూజలందుకొని గంగమ్మ ఒడిలోకి జేరుకున్నాడు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రహ్లాద్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయురాలు నాగమణి, ప్రావళిక, కృష్ణమ్మ, కల్పనా, సజిదా బేగం, నాగమనిష, పావని, అర్చన పాఠశాల విద్యార్థులు మరియు తదితరులు బాబు, అనంత్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రావు, మాధవి. తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నుండే చీరలు, గాజుల సంస్కృతి మొదలవ్వాలి.

మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుడ్డా భాగ్యరాజ్
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 11 :



నాడు కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి నుండే చీరలు, గాజుల సంస్కృతి మొదలవ్వాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ అన్నారు టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు గాజులు, చీరలు వేసుకోవాలన్న కౌశిక్ రెడ్డి మాటల పై బుడ్డ భాగ్యరాజ్ ఘాటుగా స్పందించారు గత అసెంబ్లీ ఎన్నికల్లో భార్యను, కూతుర్ని అడ్డుపెట్టుకొని " కౌశిక్ రెడ్డి శవ యాత్ర" రాజకీయం చేసి గెలిచిన నువ్వు ఇతర ఎమ్మెల్యేలను గురించి మాట్లాడేది లేదన్నారు గత కెసిఆర్ ప్రభుత్వం 38 మంది ఇతర ఎమ్మెల్యేలను అంగట్లో పశువుల్లాగా కొన్నందుకు ముందు, కేటీఆర్, హరీష్ రావు కు గాజులు చీరలు పంపించాలని అన్నారు గాజులు, చీరల సంస్కృతి హుజురాబాద్ నియోజకవర్గం నుండి ప్రారంభించాలని ప్రజలు కోరుకుంటున్నారని అందుకు కౌశిక్ రెడ్డి సిద్ధంగా ఉండాలని బుడ్డ భాగ్యారాజ్ అన్నారు.

# పోషణ మాసంలో భాగంగా ఘనంగా గ్రామ ఆరోగ్య పోషణ దినోత్సవం మరియు పోషణ ప్రతిజ్ఞ.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్11:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రమైన చండీ సబ్ సెంటర్ లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ పోషణ మాసోత్సవంలో భాగంగా బుధవారం ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ సంతోష ఆధ్వర్యంలో గ్రామీణ పోషణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం, ఆరోగ్యం పై మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ చేస్తుందని తెలిపారు. అనంతరం మహిళల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ విజయలక్ష్మి అంగన్వాడి పద్మ .రేనా ఏఎన్ఎం స్వప్న ఆశలు వీరామని మంజుల గ్రామ మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ హాయంలో విద్యా వ్యవస్థ మరుగున పడిపోయింది

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



గత ప్రభుత్వ హాయంలో విద్యా వ్యవస్థ మరుగున పడిపోయిందిఅభివృద్ధి చెందాల్సిన విద్యావ్యవస్థ అద్వాన్నంగా మారింది కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీఠతెలంగాణ రాష్ట్రం సిద్ధించాక బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో పదేళ్లపాటు విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయింది తప్ప ఎక్కడ అభివృద్ధికి నోచుకోలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి నేతృత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు గురువారం పెబ్బేరు మండల కేంద్రంలో చేపట్టిన పలు కార్యక్రమాలకు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనరెడ్డి తోపాటు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి మండల కేంద్రంలో ఒక ఎడ్యుకేషన్ ఇంటిగ్రేటెడ్ హబ్బు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు అనంతరం జాతీయ ఫుట్బాల్ క్రీడాకారిని సౌమ్య సన్మాన కార్యక్రమానికి వారు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలని క్రీడలతోనే ఉన్నత స్థాయి గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు అనంతరం క్రీడాకారిణి సౌమ్యను వారికి సన్మానించారు ఈకార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారులు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులకు భూ కేటాయింపులు పకడ్బందీగా నిర్వహించాలి...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



మంథని పట్టణంలో చేపట్టే అభివృద్ధి పనులకు అవసరమైన భూ కేటాయింపులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలో ఉన్న ప్రభుత్వ భూములను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పరిశీలించారు.కాటారం క్రాస్ రోడ్ వద్ద గల పాత డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ భూమి లెవెలింగ్ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంబేద్కర్ కాలనీలోని బర్రెకుంట చెరువు పరిశీలించిన కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంథనిలోని మల్లేపల్లి డిగ్రీ కళాశాల సమీపంలో గల 5 ఎకరాల ప్రభుత్వ స్థలం, చైతన్యపురి కాలనీలోని బాయ్స్ హై స్కూల్, గర్ల్స్ హై స్కూల్, వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న దేవాదాయ శాఖ పరిధిలోని ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని పట్టణంలో సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం, నూతన పురపాలక భవనం నిర్మాణం, సబ్ స్టేషన్ నిర్మాణం, నూతన రెవెన్యూ డివిజన్ అధికారి తహసిల్దార్ అధికారి కార్యాలయాల నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టుటకు వీలుగా అనువైన ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.మంథని పట్టణంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాల స్కెచ్ లను పూర్తి చేసి, ఏ అభివృద్ధి కార్యక్రమానికి ఎక్కడ వీలుగా ఉంటుందో వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం పేట గ్రామానికి సంబంధించి 708 ఎకరాల సింగరేణి భూసేకరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన, శోభయాత్ర, ట్రాఫిక్ రూట్ ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ పరిశీలన...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్, రామగుండం మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్ తో కలిసి పరిశీలన జరిపారు.వినాయక నిమజ్జనం గోదావరి వంతెనపై నుంచి జరుగనున్నదని కావున సిబ్బంది, బందోబస్త్ ఏర్పాట్లు, మంచినీటి వసతి, గజ ఈతగాళ్లు, లైటింగ్ వంటి సౌకర్యాలు గురించి, రామగుండం పారిశ్రామిక ప్రాంతంతో పాటు మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్, రామకృష్ణాపూర్, జైపూర్ ప్రాంతాల నుంచి కూడా నిమజ్జనానికి గణనాథులు రానున్న దృష్ట్యా ట్రాఫిక్ ఇబ్బంది కలగా కుండా నిమజ్జనం కు వచ్చే వాహనాల రూట్ మరియు వాటి ట్రాఫిక్ మళ్ళింపు ప్రాంతాలను పరిశీలించి అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నిమజ్జనంకు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం ఈసారి మరింత కట్టుదితమైన భద్రత చర్యలతో నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.సీపీ వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, గోదావరిఖని ఏసీపీ రమేష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరి టు టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, శ్రీరాంపూర్ సిఐ మోహన్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, సింగరేణి అధికారులు, మున్సిపల్, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం శ్రీ సేవాలాల్ జగదాంబ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 11:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని భీమ్లా తాండ గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ సేవాలాల్ జగదాంబ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షులు బాలు నాయక్, ఉపాధ్యక్షులు , జైల్ సింగ్, ప్రధాన కార్యదర్శి దశరథ్, కోశాధికారి విట్టల్, కార్యవర్గ సభ్యులు పాతులోత్ రవి ,దేవి సింగ్ మరియుకార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడానికి శివంపేట మండల మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, శివంపేట మండల మాజీ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణారావు, సుధాకర్, నరేష్, హనుమ, మంజియా, దుర్గయ్య, పాండ్యా, వారాల గణేష్, సత్య గౌడ్, శ్రీధర్, ప్రభు లింగం గౌడ్, ఆంజనేయులు, బిక్షపతి గౌడ్, శేఖర్ గౌడ్, తండా ప్రజలు, మరియు గణపతి నవరాత్రి ఉత్సవ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సోనాలిక ట్రాక్టర్ షోరూంలో గణనాథుడికి ఘనంగా పూజలు /నిర్వహించిన షోరూం యజమాని ధర్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి

ప్రజా గుంతకల్ న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని సోనాలిక ట్రాక్టర్ షోరూమ్ లో బుధవారం ఘనంగా గణనాథుడికిషోరూం యజమానులు ధర్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం గణనాథుడి శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌటుప్పల్ మండలంలో రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పుర ప్రముఖులు, రైతులు, ట్రాక్టర్ షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేలైన పశుపోషంతో అధిక లాభాలు సాధించవచ్చు: రీజినల్ హెడ్ వరప్రసాద్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 11 :



మెదక్ జిల్లా.శివంపేట మండలం, గోమారంలో హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రీజినల్ హెడ్ వరప్రసాద్ మాట్లాడుతూ మేలైన పశుపోషం ద్వారా అధిక లాభాలు పొందవచ్చు అంతేకాకుండా డైరీ వారు అందించే సబ్సిడీ పై దానాలను మినరల్ మిక్చర్ కాలుష్యాలను ఎప్పటికప్పుడు పశువులకు అందిస్తే అధిక పాడిన పొందవచ్చని తెలియజేశారు. అంతేకాకుండా హెరిటేజ్ డైరీ కి పాలు పోసే ప్రతి రైతుకు రెండు లక్షల వరకు ప్రమాద భీమా సౌకర్యం కలదని చెప్పారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి రైతు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ప్లాంట్ మేనేజర్ బొడ్డు మల్లయ్య, వెటర్నరీ డాక్టర్ ప్రదీప్, రైతులు గంగిరెడ్డి జనార్దన్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరు రైతులు పాల్గొన్నారు.

# అటవీ అమరవీరులకు జోహార్లు....

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:





అటవీ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ నివాళులు అర్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అటవీ అమరవీరుల సంస్కరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బంది జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.అనంతరం అటవి శాఖ సిబ్బంది చేపట్టిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. అటవీ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా జిల్లా అటవీశాఖ సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి చెప్పు దెబ్బలు తింటావ్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు మహిళా నేతల వార్నింగ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరోసారి వివాదాస్పదంగా మారారు. బీఆర్ఎస్ ను వీడిన ఎమ్మెల్యేలకు చీర, గాజులు పంపుతున్నానని వాటిని వేసుకోవాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.బుధవారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు మహిళలను కించపరచడం మానుకోవాలని, మరోసారి ఆడవారిని కించరుస్తూ మాట్లాడేతే చెప్పుదెబ్బలు తప్పవని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, కె.ఎల్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతలారెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా వార్నింగ్ ఇచ్చారు. రాజకీయాల్లో మహిళలను అవమానించేలా మాట్లాడటం మంచి పద్ధతి కాదని, రాష్ట్ర ఉద్యమంలో అగ్రభాగాన పోరాడింది మహిళలేనన్నారు. మరోసారి చీరలు గాజులు చూపిస్తే కౌశిక్ రెడ్డి చెప్పు దెబ్బలు తినాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. మిస్టర్ కౌశిక్ రెడ్డి.. ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని మహిళలను అవమానించేలా బీఆర్ఎస్ నేతలు పదే పదే మాట్లాడటం వల్లే తాము చెప్పు చూపించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. మహిళలను కించపరిచేలా మాట్లాడిన పాడి కౌశిక్ రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయాలని అలాగే, పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుని ఆయనను విచారణకు పిలవాలని డిమాండ్ చేశారు. పాడి కాశిక్ రెడ్డికి పాడే ఎక్కే సమయం వచ్చిందని దుయ్యబట్టారు. నీ దరిద్రపు గొట్టపు చరిత్ర అందరికి తెలుసన్నారు. మొన్న కేటీఆర్, ఇవాళ కౌశిక్ రెడ్డి మహిళలను అగౌరవ పరిచేలా మాట్లాడుతున్నారని బహిరంగంగా క్షమాపణలు చెప్పకుంటే ఈ సమాజంలో ఎలా తిరుగుతారో చూస్తామన్నారు.

# దేవలమ్మ నాగవరంలో మెగా ఉచిత వైద్య శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో గురువారం రోజున మెగా ఉచిత వైద్య శిబిరం 12 9 2024 రోజున దేవలమ్మ నాగవరం లో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మాజీ సర్పంచ్ బూడిద లక్ష్మమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు బూడిద యుగంధర్ రెడ్డి బూడిద దేవేందర్ రెడ్డి డాక్టర్ బూడిద నరేందర్ రెడ్డి నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.అదేవిధంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్ సిటీ మరియు ఎల్బీనగర్ బ్రాంచ్ మరియు ఎం ఎస్ జె క్యాన్సర్ హాస్పిటల్స్ కు చెందిన అనుభవజ్ఞులైన డాక్టర్లచే పరీక్ష నిర్వహించబడునని తెలిపారు.అదే విధంగా మహిళలకు ప్రత్యేకంగా క్యాన్సర్ కి సంబంధించిన పరీక్షలు నిర్వహించబడనని తెలిపారు. కావున గ్రామంలోని మహిళలు పురుషులు చిన్నపిల్లలు పెద్దవాళ్ళ ప్రతి ఒక్కరు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియం చేసుకోవాల్సిందిగా వారు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పైన వచ్చిన ఆరోపణను ఖండించిన గోవిందరావుపేట మండల నాయకులు

ప్రజా గొంతుక న్యూస్, ములుగు స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు సెప్టెంబర్ 11: సిగ్నల్ యూట్యూబ్ ఛానల్ శివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మలుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పైన ఆరోపణ చేసి తన యూట్యూబ్ ఛానల్ లో ఒక వీడియో చేసి, సోషల్ మీడియా వేదికగా వైరల్ చేయడం జరిగిందనీ, దీనిని మేము ఖండిస్తున్నామనీ, మా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం 2016 నుండి, 2019 వరకు నువ్వు ఏదైతే చెప్పినా సాహితీ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సమస్తకు ఎవరు వర్క్ ఆర్డర్ ఇష్యూ చేశారు? ఎవరు ఆ సమయంలో అధికారంలో ఉన్నారు? ఎవరు ఆ శాఖకు మంత్రిగా ఉన్నారు. మీకు 16 సంవత్సరాల జన నిజంలో అనుభవం ఉన్నదని చెప్పి మీరే చెప్పారు ఇంత అనుభవం ఉన్న మీరు, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చింది. ఈ సంస్థకు ఎప్పుడు నిధులు విడుదల చేసిందనేది సమాచారం మీ దగ్గర లేదా? గత ప్రభుత్వమే ఈ సమస్త కు 18 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసినట్టు సమాచారం తెలవదా? ఏం తెలియకుండానే ఎప్పుడు ప్రజలకు సేవ చేస్తూ, ప్రజా సేవకురాలుగా ఉండే సీతక్కకు అన్నదండగా ఉంటూ ఆమె బాటలో నడుస్తున్న పైడాకుల అశోకుని రాజకీయంగా దెబ్బతీయడం కోసం ఇలాంటి చిల్లర వీడియోలు చేపిస్తున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులకు, నీకు, ములుగు జిల్లా, గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల తరఫున గట్టి వార్నింగ్ ఇవ్వడం జరుగుతుంది. నీకు చేతనైతే ప్రభుత్వం చేసే మంచిని కూడా చూపెట్టాలి. ఇంతవరకు నీ యూట్యూబ్ ఛానల్ లో ప్రభుత్వం గురించి ప్రభుత్వం చేసిన మంచి పనుల గురించి ఒక్క వీడియో అన్నదా చూడు, ప్రతిపక్ష పార్టీల తరఫున ప్రశ్నించడం తప్పు కాదు కానీ, కావాలని పని కట్టుకొని ప్రభుత్వం మీద, కాంగ్రెస్ పార్టీ మీద బురద జల్లడమే పనిగా పెట్టుకున్నావు శివారెడ్డి, ఇది మంచిది కాదు, నీ వల్ల నిజంగా ప్రజల కోసం ప్రజల సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే యూట్యూబ్ ఛానల్లకు మీలాంటి వాడి వల్ల చెడ్డ పేరు వస్తున్నది. ఇకనైనా నీ పద్ధతి మార్చుకొని నిజం తెలుసుకొని వీడియోలు చేయి, ప్రజలకు, ప్రభుత్వానికి మీడియా అనేది వారధిగా ఉండడం నేర్చుకో శివారెడ్డి, ఇంకొకసారి ఇలాంటి పిచ్చి, పిచ్చి వీడియోలు చేసి మా నాయకులను బదునాం చేయాలని చూస్తే, బాగుండదు అని చెప్పి ఖండిస్తున్నాము. శివారెడ్డి.. పైడాకుల అశోక్ కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని చెప్పి డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పడిదల సాంబయ్య, గ్రామ అధ్యక్షుడు పోశాల రాజు, చిక్కుల వెంకటేష్, కాసర్ల రాంబాబు, బిజ్జ సురేష్, భూరెడ్డి సత్యనారాయణ, జక్కి వికాస్ రాజ్, తిరుపతి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# పాఠశాల సందర్శన... జి సి డి ఓ కవిత

ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి:

జిల్లా విద్యాశాఖ అధికారి కరీంనగర్ మరియూ పెద్దపల్లి అదనపు బాధ్యతలు. స్వీకరించిన జి సి డి ఓ కవితబుధవారం రోజున ఉదయం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సుల్తానాబాద్ మండలం ను ఆకస్మికంగా సందర్శించడము జరిగిందని ఈ సందర్భంగా ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలలో అనుపస్థితిగా ఉండడము మరియు ప్రధానోపాధ్యాయుల వారి అనుమతి లేకుండా మూమెంట్ రిజిస్టర్ లో రాయకుండా స్కూల్ ప్రామిస్ వదిలి..జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయమునకు రావడం గమనించడం జరిగినదని ప్రధానోపాధ్యాయుల వారు కూడా తన అనుమతి లేకుండా పాఠశాలను మధ్యాహ్నము 12 గంటల 25 నిమిషాలకు పాఠశాలలను వదిలి రావడం తెలియజేసినారు.పై విషయమై తగు చర్యలు తీసుకొనుటకు ఆదేశాలు జారీచేశారు.పాఠశాలల పని వేళలలో ఏ ఉపాధ్యాయులైన బయటకు వెళ్లవలసిన అవసరం ఉన్నప్పుడు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారి అనుమతి తీసుకుని మూమెంట్ రిజిస్టర్ లో వ్రాసి మాత్రమే బయటకి వెళ్ళవలసినదిగా ప్రధానోపాధ్యాయులకునూ, ఉపాధ్యాయులకునూ బోధనేతన సిబ్బందిని కోరారు.


# ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం.

దాతలను అభినందించిన ఎంఈఓ బుచ్చా నాయక్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 11 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం ఎంపీపీ ఎస్ గూడూరు పాఠశాల పిల్లలకు మధ్యాహ్న భోజనానికి స్టీల్ ప్లేట్స్ డాక్టర్ వంశీకృష్ణ, ఎంఎస్ఎన్ లాబొరేటరీస్ వారి సహకారంతో, గూడూరు పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్ పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ బుచ్చా నాయక్, గూడూరు పాఠశాల హెచ్ఎం మాధవి మేడం సహెూపాధ్యాయురాలు రేణుక, సిఆర్పి రవీందర్, శ్రీధర్ రావు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని నాయకులు కీసర వేణుగోపాల్ రెడ్డి, బైరబోయిన శ్రీనివాస్, నరెడ్ల మల్లేష్ నాయుడు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 17వ వార్డు అంబేద్కర్ నగర్ లో రామాలయం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఏబీఎన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహం వద్ద వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.గత 37 సంవత్సరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జ్యోతి కరుణాకర్,మునగ వెంకటేష్, జిల్లెల అంజయ్య, జల్లా శ్రీనివాస్, వద్దేపల్లి నరేష్,మొగిలి మధు, దాసరి శ్రీనివాస్, షేక్ సయ్యద్, నిమ్మల సాయికుమార్, చెరుకు రణధీర్, ఇరుగుల లాజర్, బొజ్జ మల్లయ్య, బొజ్జ నవీన్, వావిలాల ప్రభాకర్, వద్దెపల్లి మహేష్, పసుపులేటి రవి, కస్తూరి రాము తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:





రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి.మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఐపిఎస్ లతో కలిసి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. అనంతరం హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సీపీ స్వయంగా పోలీస్ సిబ్బంది,తబిత ఆశ్రమం, రామగుండం, మధుస్ మంథని డివిజన్ హ్యాండ్ క్యాప్డ్ వెల్ఫేర్ సొసైటీ,బాలల సంరక్షణ ఆశ్రమం, గోదావరిఖని, లోని పిల్లలకి భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేయడం జరిగింది.అనంతరం సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిది ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ముఖ్యంగా రామగుండం కమిషనరేట్ పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల నిర్వాహకులు, యువత జాగ్రత్తలు తీసుకోవడం కనిపించిందని, ఇదేరీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ తెలిపారు.అనంతరం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గత ఐదు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభయాత్రను సీపీ ప్రారంభించగా గణపతి దేవుని ప్రతిమను డప్పు వాయిద్యాలతో, పోలీస్ అధికారులు సిబ్బంది, పిల్లలు, మహిళల కోలాటం ఆట పాటలతో అందరు ఆనందోత్సవ నృత్యాలతో కోలాహలం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి గోదావరి నది లో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసిపి రమేష్ బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ , జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు , ఏఆర్ ఏసీపీ సురేంద్ర ,ఏఓ అశోక్ కుమార్, వివిధ విభాగల ఇన్స్పెక్టర్ లు, పెద్దపల్లి, మంచిర్యాల పరిధిలోనీ సీఐ లు ఆర్ఐలు దామోదర్, మల్లేశం,సంపత్, శ్రీనివాస్ ఆర్ఎస్ఐ లు, స్పెషల్ పార్టీ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాదేవపూర్ గ్రామంలో గణనాథుని సన్నిధిలో రాంప్రసాద్ గౌడ్ పూజలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



మహాదేవపూర్ గ్రామంలో ఉన్న గణనాథుని సన్నిధిలో కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ పూజలు నిర్వహించారు. అక్కడి కమిటీ సభ్యులు అయనకు శాలువాతో సత్కరించారు.విగ్నేశ్వరుడు అందరి విఘ్నలు తొలగించి, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.అయన వెంట పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ప్రజా గొంతుక

గురువారం12 సెప్టెంబర్ 2024

## ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన...అశోద వంశీ

ప్రజా గుంతక పెద్దపల్లి ప్రతినిధి:



పెద్దపల్లి జిల్లా,ధర్మారం నివాసి అశోద వంశీ (25) ఆత్మహత్యతో అకాలమరణం చెందగా,సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి గుమ్మడి శ్రీహరి నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా ఒప్పుకోవడం జరిగిందని అప్పుడు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి.,ఎల్విపి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో నేత్రాలు (కార్నియాలు) సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య స్వాతి, తల్లి తండ్రులు.లలిత – శంకరయ్య ,అన్నవదినలు మహిపాల్ – భువనేశ్వరి. సుదర్శన్ –లక్ష్మి, కుమారుడు మిల్కి లకు సహకరించిన విజయ్,సాయి, నవీన్, ప్రవీణ్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి, సలహాదారులు నూక రమేష్,వాసు, చంద్రమౌళి ,డాక్టర్ సందీప్, రాజమౌళి, పృధ్విరాజ్, క్యాతం మల్లేశం సారంగం అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో గణనాధుడికి ప్రత్యేక పూజలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 11 :



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి వద్ద రజక సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు చేసి, వచ్చినటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. గణనాథుడి కృపతో వర్షాలు బాగా కురిసి, పాడిపంటలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ముందు పూజ్యుడైన గణనాధుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు, పెద్దలు, గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలపై అక్రమ కేసులు ఆపివేయాలి

దండెపల్లి మండలాధ్యక్షులు లక్ష్మణ్

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల నియోజకవర్గం, దండెపల్లి :



మంచిర్యాల జిల్లాలో టి.యస్.ఎం.సి, ఎన్.ఎం.సి దాడులు తక్షణమే ఆపాలని ఆర్.ఎం.పి, పి.ఎం.పి మీటింగ్లో అధ్యక్షుడు కొప్పుల లక్ష్మణ్ దండేపల్లి లో మాట్లాడుతూ....ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ఆర్ఎంపీలకు సముచిత స్థానం కల్పిస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మమ్ములను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని ఆయన వాపోయారు. ఆర్.ఎం.పి పిఎంపీలు చాలీచాలని కామ మాత్రం ఫీజులతో ఎప్పుడు ఇచ్చిన ఇవ్వకపోయినా మానవసేవే మాధవసేవగా భావించి గ్రామాలలో పేద ప్రజలకు సేవలు చేస్తున్న అత్యుత్తములు ఆర్ఎంపీ లే అని ఆయన అన్నారు. నిస్వార్థంతో సేవ చేసే మమ్ములను క్వాలిఫైడ్ డాక్టర్స్ ఇబ్బంది పెట్టి కేసులు పెడుతూ పేద ప్రజలకు రాత్రింబవళ్లు సేవ చేయకుండా మమ్ములను ఇబ్బందికి గురి చేస్తున్నారని తమ హాస్పిటల్స్ ఆర్ఎంపీల వల్ల నడవడం లేదని గ్రామాలలో ఆర్ఎంపీలు లేకుంటే తాము ఎక్కువగా దోచుకోవడానికి వీలవుతుందని భావించి, దురుద్దేశంతో ఈ దాడులు చేస్తున్నారని ఆయన అన్నారు. తాము చేసే వైద్య సేవలు ( ఫస్ట్ ఎయిడ్ ) ఆర్ఎంపీలు చేయడం వల్ల అడపా తడపా ఆర్థిక భారంతో నడవడం కారణంగా ఆర్ఎంపీలు లేనిచో తమకు ధనార్జన సమకూరుతుందనే దురుద్దేశంతో ప్రభుత్వం దాడులు చేయమని అనకపోయినా తమ ఇష్టానుసారం ఆర్ఎంపీల మీద దాడులు చేస్తూ కేసులు చేస్తూ ఆర్ఎంపీలను భయభ్రాంతులకు గురిచేయడం సరైనది కాదని ఆయన అన్నారు. ఆర్ఎంపీల వలన తన ధనార్జనను దోచుకోవడం వీలుకాదని గ్రామాల్లో పనిచేస్తున్న ఆర్ఎంపీలపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తే తమకం ఆదాయము సమకూరుతుందని భావించి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. పేదవాడికి ఆర్థికంగా భారం లేకుండా ఉపయోగపడే ఆర్ఎంపీలను ప్రభుత్వం కాపాడుకునే అవసరం ఎంతైనా ఉందని, వారికి తగిన గుర్తింపు ఇవ్వాలిఆయన కోరారు. కానీ వారిపై టిఎంసి వాళ్ళు ఐఎంసి వాళ్ళు దాడి చేయడం సబబు కాదు అని మాట్లాడారు. ఈ సభలో అధ్యక్షుడు కొప్పు లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ సందునేని నరసయ్య, అప్పాలు సత్తయ్య, గ్రామీణ వైద్యులు తదితరు పాల్గొన్నారు.

## గణనాధునికి ఘనంగా మహా హారతుల పూజ.

సర్వ విఘ్నాలను తొలగించు సిద్ధి వినాయక

సిద్ధి వినాయక అసోసియేషన్ కమిటీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి మహా హారతులు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



గణపతి ప్రజల సర్వ శుభాలను ప్రసాదించాలని జమ్మికుంట పట్టణంలోని 29వ వార్డులో సిద్ధి వినాయక అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతిష్టించిన గణేష్ మండపంలో పూజ ఘనంగా నిర్వహించడం జరిగింది. గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా సమితి వారి గణపతి మండపంలో మహా హారతుల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సిద్ధి వినాయక అసోసియేషన్ మహిళలందరూ పాల్గొనడం జరిగింది.

## నీట్ పీజీ లో123 వ ర్యాంక్ సాధించిన సచిన్ సాయి నాయక్

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్



నీట్ పీజీ సెట్ 2024 ఫలితాలలో చౌటుప్పల్ చెందిన డాక్టర్ గుగులోతు సచిన్ సాయి నాయక్ జాతీయ స్థాయిలో( ఎస్టి )విభాగంలో 123వ ర్యాంకు సాధించాడు సచిన్ సాయి నాయక్ తల్లిదండ్రులు జి శంకర్ నాయక్ పోస్ట్మాస్టర్ గా పోస్ట్ ఆఫీస్ లో జాబ్ చేస్తున్నారు తల్లి జి అరుణ గృహిణి సచిన్ సాయి ప్రాథమిక విద్య చౌటుప్పల్ చదువుకున్నారు. హైదరాబాదులోని పటాన్చెరువు మహేశ్వరి మెడికల్ కళాశాలలో పూర్తి చేశాడు ఏ విధమైన కోచింగ్ తీసుకోకుండానే ఇంటి వద్ద నుండి పరీక్షలు రాసి జాతీయస్థాయిలో ర్యాంకు సాధించాడు ఎంబిబిఎస్ లో 66% మార్కులు సాధించారు

## ఐద్వా రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి



మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చెయ్యాలి

ప్రతి మహిళ కు నెలకు 2500 రూ ఇవ్వాలి

మహిళాలకు స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్

ప్రజా గొంతుక సెప్టెంబర్ 11 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

అశ్వరావుపేట నియోజకవర్గంలో ములకలపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మహాలక్ష్మి పథకాన్ని వెంటనే అమలు చేసి ప్రతి మహిళ కు నెలకు 2500 రూపాయలు ఇవ్వాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర 4వ మహాసభలు కొత్తగూడెం పట్టణంలో జరగనున్నాయని.ఈ మహాసభలను జయప్రదం చేయాలని ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు.బుధవారం నాడు మండల కేంద్రంలోని ఐద్వా 8 వ మండల మహా సభలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు సంక్షేమ పథకాలు అందించాడం లో ప్రభుత్వలు విఫలం అవుతున్నాయని ప్రత్యేకంగా మహిళల కోసం సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళల పై అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నాయని పని ప్రదేశాల్లో మహిళల పై లైంగిక వేధింపులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపు గా వ్యవహరిస్తుందని ఆరోపించారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు భద్రత భరోసా లేకుండా పోయిందని అన్నారు.మహిళలు సాంఘిక,రాజకీయ ఆర్థిక, సంస్కృతిక రంగాలలో చైతన్యం పెంపొందించాలని మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు ఉద్యమాల ద్వారా కొన్ని హక్కులు సాధించుకున్నప్పటికీ ప్రపంచీకరణ ఆర్థిక విధానాల నేపథ్యంలో సమస్యల సుడిగుండంలోకి నెట్టబడుతున్నారని తెలియజేశారు.పోడు భూములకు హక్కులు రాని మహిళల పోడు సాగుదారులకు హక్కు పత్రాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో వలస వచ్చిన ఆదివాసి మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం వలస ఆదివాసి మహిళల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.వలస ఆదివాసీ గ్రామలకు మంచినీటి సౌకర్యం,విద్యుత్ సరఫరా వీధి రోడ్లు తదితర సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గావీటి సరళ,జిల్లా ప్రధాన కార్యదర్శి మందలపు జ్యోతి,ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు వాణి,మండల అధ్యక్షురాలు మేకల అనసూర్య,మండల కార్యదర్శి పాయం అమల, గౌరి లక్ష్మి, సమ్మక్క,కొడిమే మీనాక్షి, పోడియం అనిత,కోండ్రు సావిత్రి, పోడియం సమ్మక్క,జులీ, లీలావతి,దేవి,రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది

### - ఎస్సై సతీష్ కుమార్



ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం:

బచ్చన్నపేట మండలంలోని వి ఎస్ ఆర్ నగర్ గ్రామంలో వంగ సుదర్శన్ రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన గణేష్ మండపం లో వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవాలు 5 వ రోజు పూజ కార్యక్రమంలో బరిగే విజయ్ స్వర్ణలత దంపతులు ఘనంగా పూజలు నిర్వహించారు అనంతరం విజయ్ స్వర్ణలత దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి స్థానిక ఎస్సై కంకల సతీష్ కుమార్ పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని అన్నదానం చేసిన దంపతులను అభినందించారు యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడవాలన్నారు గణేష్ మండపాల వద్ద ఎవరికి ఇబ్బందులు కలకుండా చూడాలన్నారు యువజన సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన కఠిన చర్యలు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోనేటి స్వామి యువజన సంఘం అధ్యక్షులు కళ్యాణం ధనుంజయ్ కుమార్ కోనేటి నరేష్ జిట్టా శ్రీకాంత్ జవాన్ పరమేష్ శ్రీరాముల హరి రెడ్డబోయిన నరసింహులు ఆలేటి భాను జంగా సాయికుమార్ మహేష్ దిలీప్ సాయి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వినాయక నిమజ్జనం స్థలం(గుడి చెరువు) పరిశీలన

**ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం:**



బచ్చున్నపేట మండల కేంద్రంలో వినాయక నిమజ్జనం సందర్భంగా నిమజ్జన స్థలాని(గుడి చెరువు) సీఐ సాయి రమణ ,ఎస్సై కంకాల సతీష్ కుమార్, నిమర్జనా స్థలాన్ని పరిశీలించడం జరిగింది. నిమజ్జనానికి కావాల్సిన తగిన ఏర్పాట్లను చేసుకోవాలని మరియు నిమజ్జనానికి వచ్చేభక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లను చేయాలనీ లైట్లు బారికెట్లు సమకూర్చాలని పంచాయతీ మరియు ఎలక్ట్రికల్, రెవెన్యూ డిపార్ట్మెంట్ లకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, ఎంపీడీవో, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి విద్యానాథ్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్..**

**ఉమ్మడి మద్దూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ సుడిగాలి పర్యటన.**

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**



జనగామ నియోజకవర్గం ఉమ్మడి మద్దూరు మండలంలోని వల్లంపట్ల,బైరాన్ పల్లి, కూటిగల్ , బెక్కల్ గ్రామలలో నిరుపేదలు వివిధ రకాల వ్యాధులతో బాధ పడుతుండగా, వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా, ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధుల దాదాపు 2,00,000 రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. 1.వల్లంపట్ల గ్రామంలో: తుమ్మలపల్లి లావణ్య, 2.బైరాన్ పల్లి గ్రామంలో: రంగు చంద్రం 3. కూటిగల్ గ్రామంలో మణెమ్మ,అరె వెంకటయ్య 4. బెక్కల్ గ్రామంలో పొన్నం వెంకటయ్య, గుండె చంద్రమ్మ లకు మంజూరైన చెక్కులను బాధితులకు వారి గ్రామాలలోకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయించిన నాగపురికిరణ్కుమార్కిఅలాగేగౌరవముఖ్యమంత్రివర్యులురేవంతరెడ్డిగారికిప్రత్యేకకృతజ్ఞతలుతెలియజేశారు.. ఈకార్యక్రమంలోమద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మ్యక మల్లేష్,మండల మహిళా అధ్యక్షురాలు గుండేగొని లత మల్లేష్ గౌడ్,వల్లంపట్ల,బైరాన్ పల్లి, కూటిగల్,బెక్కల్ ల గ్రామశాఖ అధ్యక్షులు వేల్పుల ప్రకాష్, కొలిపాక ఉపేందర్,బాలరాజు, భాషసబోయిన గ్ర శ్రీను, వీర బైరాన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక ఉపేందర్, బెక్కల్ గ్రామ శాఖ అధ్యక్షులు భాషబోయిన నర్సిములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అరె సాయిలు, కనకయ్య, గందే మల్లేశం,గడ్డం బద్రప్ప, వంగపల్లి భిక్షపతి, బాపురాజు, బండి కృష్ణ, వేణు,రవి, తదితరులు పాల్గోన్నారు.